నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

సమైక్య రాష్ట్రంలో మన బతుకు బచ్చన్నపేట చెరువోలెనే ఉండే..! : సీఎం కేసీఆర్

జనగామ , నవంబర్ 18: సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రజల గతి, బతుకు బచ్చన్నపేట చెరువోలెనే ఉండేదని సీఎం కేసీఆర్ అన్నారు. జనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై.. భారీగా హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'చేర్యాల బాగా చైతన్యం ఉన్న గడ్డ. చేర్యాల నాకు ఇష్టమని రాజేశ్వర్‌రెడ్డి చెప్పిండు. నింజనే నాకు ఇష్టం. మీకు తెల్వది. ఇక్కడ గుడిలో నా క్లాస్‌మేట్లు రారా..పోరా అని పిలుచుకునేటోళ్లే కొన్ని వందలమంది ఈ ప్రాంతంలో ఉన్నరు. లద్దునూరు, మద్దునూరులో, తరిగొప్పులలో ఎంతోమంది ఉన్నరు. వాళ్లంతాకు నా ప్రాణమిత్రులు' అని సీఎం కేసీఆర్ తెలిపారు.

హైదరాబాద్ ఆదివారం 19-11-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి:30 సంచిక:86 పేజీలు:6 వెల: రూ.1/-

జనగాంలో మొరిగిపోయిన కుక్క ఏం చేసిందో తెలుసా..? మండిపడ్డ సీఎం కేసీఆర్



జనగాం, నవంబర్ 18: కాంగ్రెస్ పార్టీ నాయకులపై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కలు మస్తు మొరుగుతయ్.. దాన్ని లెక్క పెట్టొద్దు.. ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. జనగాం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

తెలంగాణ ఉద్యమంలో ఎవ్వడు లేడు. ఇవాళ వచ్చి మాట్లాడుతుండ్రు కాంగ్రెసోళ్లు. యెన్నటికి ఎవడో అన్నడట.. వంటలన్నీ మీరు వండి తయారు పెట్టుర్రి. యాలకు నేను వచ్చి వడ్డిస్తా అన్నడట. తెలంగాణ కోసం కొట్లాడింది ఎవడు..? ఉద్యమం మొదలుపెట్టింది ఎవడు..? ప్రాణాలకు తెగించి, పేగులు తెగేదాకా జై తెలంగాణ అని నినదించి తెలంగాణ సాధించినోడు ఎవడు.?సాధించిన తెలంగాణను దేశంలో నవంబర్ చేసింది ఎవడు..? 24 గంటల కరెంట్ తెచ్చినోడు ఎవడు..? ప్రతి ఇంటికి మంచినీరు తెచ్చినోడు ఎవడు..? పంటలకు సాగునీరు తెచ్చినోడు ఎవడు..? యాలకు ఇప్పుడొచ్చి వడ్డన చేస్తాం అంటారా..? సాయి సంసారి లచ్చి దొంగ అని లఫాంగా మాటలు మాట్లాడకుంటూ. కాకరకాయ తోకర కాయ మాటలు మాట్లాడుకుంటూ.. ఎవర్నీ గోల్ చేస్తరు నాకు అర్థం కాదు. మనం గీడ అంత పిచ్చి పోసిగాళ్లం ఉన్నామా..? అని కేసీఆర్ ప్రశ్నించారు.

ఈ దేశంలో తిట్లు కరువు ఉన్నాయా..? మనకు తిట్టరాదా..?

రాజేశ్వర్ రెడ్డి రంది పడుతుండు. ఎవడో జనగాం వచ్చి వర్లిపోయిండట. కుక్కులు మస్తు మొరుగుతాయి. దాన్ని లెక్క పెడుతామా..? జనగాంలో మొరిగిపోయిన కుక్క ఏం చేసిందో తెలుసా. రైఫిల్ పట్టుకుని ఎవడ్రా తెలంగాణ ఉద్యమం చేసేదని కరీంనగర్ మీదకు పోయిండు. ఆ రోజు నుంచి ప్రజలు రైఫిల్ రెడ్డి అని పేరు పెట్టిండ్రు. వీళ్లు వచ్చి మాట్లాడుతాం అంటే కనీసం సిగ్గుండాలి. ఆంధ్రోళ్ల బూట్లు మోసుకుంటూ ఉండి, ఆ రోజు చంద్రబాబుకు చెంచాగిరి చేసుకుంటూ ఉండి.. ఆనాడు పేగులు తెగేదాకా కొట్లాడిన రాజేశ్వర్ రెడ్డిని, తెలంగాణ ఉద్యమకారులను, వాళ్లందరికి నాయకత్వం వహించి ఆమరణదీక్ష పట్టిన కేసీఆర్‌ను తిడుతుంటే ఇది మర్యాదానా..? ఇదే కాదు కేసీఆర్‌కు పిండం పెడుతా అంటడు. ఎవరికి పిండం పెట్టాల్నో మీరు నిర్ణయించాలి. ఇది మర్యాదానా..? ఇది రాజీకంయ అంటారా..? ఇట్ల సభ పెట్టుకుని నీ పార్టీ పాలసీ చెప్పుకో. గెలిచేటోడు చేస్తడా.. ఈ పని, డిపాజిట్లు పోయి ఓడిపోతామని భయపడేటోడే ఈ మొరుగుడు మొరుగుతరు అంతే కదా. తిట్టాలంటే ఈ దేశంలో తిట్లు కరువు ఉన్నాయా..? మనకు తిట్టరాదా..? ఇయ్యాల మొదలు పెడితే రేపటి దాకా తిట్టొచ్చు. మనం ఆప ని చేస్తలేం. మన విషయం చెప్పుకుంటున్నాం. దయచేసి మీరందరూ ఆలోచించి ఓటేయాలని కేసీఆర్ పేర్కొన్నారు.

బచ్చన్నపేట చౌరస్తాలో ఏడ్సిన..

కాంగ్రెస్ హాయాంలో చెరువుల్లో నీళ్లు కనబడకపోయేది. చాలా భయంకరమైన పరిస్థితి. బచ్చన్నపేట మండల కేంద్రం నుంచి పోతున్నాం.. కారు ఆపి మాట్లాడుతున్నాను. మొత్తం ముసులోళ్లు ఉన్నారు. యువకులు లేరా అని అడిగాను. 9 ఏండ్ల నుంచి కరువు.. బతుకపోయారు అని చెప్పారు. మూడు నాలుగు కిలోమీటర్ల నుంచి మంచినీళ్లు ఎడ్ల బండి మీద తెచ్చుకుంటున్నాం. ఏడేండ్ల నుంచి చెరువు ఎండిపోయింది. చుక్క నీరు లేదు. బతుకలేని పరిస్థితి ఉందని చెప్తే ఏడ్సిన.. నాకే దుఃఖం వచ్చింది. ఇదేం గోస తెలంగాణకు. కృష్ణా, గోదావరి జీవనదుల మధ్య ఉండి ఇంత అన్యాయానికి గురైతే ఏ జాతి అయినా ఊరుకుంటదా.? అని బచ్చన్నపేట చౌరస్తాలో ఏడ్సిన. తెలంగాణ వచ్చిన తర్వాత 10 ఏండ్ల నుంచి బచ్చన్నపేట చెరువు నిండే ఉంటుంది అని కేసీఆర్ తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి.. గులాబీ కండువా కప్పిన కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 18:మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో టీపీసీసీ కార్యదర్శి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి కేటీఆర్ అమరేందర్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో మిర్యాల గూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌ను వీడి సొంత గూటికి రావడం సంతోషంగా ఉందని అమరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

2018, 2023 ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తామని చెప్పడంతోనే కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు నిన్న మీడియాలో సమావేశంలో అమరేందర్ రెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే.

కాంగ్రెస్ అధిష్టానం తనకు టికెట్ ఇవ్వకుండా మోసం చేసిందని, తనకు కాకుండా ఇతరులకు టికెట్ కేటాయించి అవమాన పర్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకోసం కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో అందరం కలిసి గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తనను నమ్ముకొని వెంట వచ్చిన నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్‌లో తప్పక న్యాయం జరుగుతుందన్నారు.

మూడో తేది తర్వాత దేశంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు-మోడీ



రాజస్థాన్ నవంబర్ 18:భరత్ పూర్.. రాజస్థాన్ .. దేశాన్ని సర్వనాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి అంతిమ రోజులు సమీపించాయని ప్రధాని మోడీ అన్నారు.. డిసెంబర్ 3వ తేదీ తర్వాత కాంగ్రెస్ పార్టీ దేశంలో మాయమైపోవడం ఖాయం అని వ్యాఖ్యానించారు.. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భరత్ పూర్‌లో జరిగిన సభలోమాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ, రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోత్‌పై ధ్వజమెత్తారు. అవినీతి, అల్లర్లు, నేరాల పట్ల రాజస్థాన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని బుజ్జగింపు ధోరణని విధానాలతో నేరస్థులకు స్వేచ్ఛనిస్తోందని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ తన స్వలాభం కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టేందుకు సైతం వెనుకాడదని మండి పడ్డారు. కాంగ్రెస్ పాలనలో రాళ్ల దాడి, కర్ఫ్యూ, అల్లర్ల కారణంగా రాజస్థాన్ ప్రజలు హోలీ, రామనవమి, హనుమాన్ జయంతి మరే ఇతర పండుగను శాంతియుతంగా జరుపుకోలేకపోయారన్నారు.

దీంతో రాజస్థాన్ ప్రజలు కాంగ్రెస్ ను ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు..

రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు సరికాదు : మంత్రి తలసాని

హైదరాబాద్, నవంబర్ 18: అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు సరికాదని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నసత్‌నగర్ నియోజకవర్గంలోని కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తిక వన మహోత్సవం లో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు.

అధికారంలో ఉన్నామని వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం బాధకరమని పేర్కొన్నారు. అమీర్‌పేట లో టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. 1994లో ఎన్టీఆర్ తనకు రాజకీయ జీవితం ప్రసాధించిన మహనీయుడని ఎన్నటికీ మరవనని స్పష్టం చేశారు.

బన్సీలాల్ పేట డివిజన్‌లో మంత్రి తలసాని శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వాలు ఇండ్ల నిర్మాణం కోసం నామమాత్రపు ఆర్థిక సహాయం అందించాయని ఆరోపించారు. పేదల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఉచితంగా అందజేశారని వెల్లడించారు. నగరంలో ప్రతి ఇంటికి నెలకు 20 వేల లీటర్ల వరకు తాగునీరు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు సాధ్యమని ఆయన అన్నారు.

ధరణి ముద్దు.. పట్వారీ వ్యవస్థ వద్దు.. ఆలోచించి ఓటేయండి : మంత్రి కేటీఆర్

కామారెడ్డి, నవంబర్ 18:కాంగ్రెసోళ్లు ధరణి ఎత్తేసి, పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తెలిపారు. పట్వారీ వ్యవస్థ వద్దు.. ధరణి ముద్దు అనేటోళ్లు తమకు ఓటేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గం పెద్దమల్లారెడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ధరణి పోర్టల్‌ను ఎత్తేసి పట్వారీ వ్యవస్థ తీసుకురావాలని కాంగ్రెసోళ్లు అంటున్నారు. పట్వారీలను తీసుకొచ్చి మళ్లీ మన జీవితాలను ఆగం చేసారట..? రైతులను చావగొట్టి దళారుల రాజ్యం తెస్తామని అంటున్నారు. 24 గంటల కరెంట్ కావాలంటే కేసీఆర్‌కు ఓటేయండి. పట్వారీ వ్యవస్థ వద్దు.. ధరణి ముద్దు అనేటోళ్లు మాకు ఓటేయండి. ధరణిలో కూడా ఇబ్బందులు ఉండొచ్చు. ఏమన్నా చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే మంచిగా చేసుకుందాం. ఎలుకలు ఉన్నాయని చెప్పి ఇల్లును కాలబెట్టుకోం కదా..? ధరణి కూడా 90 శాతం మంచిగా ఉన్నది. ఆ పది శాతం కూడా సరి చేసుకుందాం. పాత పట్వారీ వ్యవస్థ వద్దు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

కేసీఆర్ రాకతో కామారెడ్డి రూపురేఖలు మారిపోతాయి..

ఎన్నటికైనా మనోడు మనోడు అయితడు.. మందోడు మందోడు అయితడు. తెలంగాణపై కేసీఆర్‌కు ఉండే ప్రేమ రాహుల్, మోదీకి ఉంటదా..? మరి మనోడిని గెలిపించుకుందామా..? లేకపోతే ఢిల్లీ వాళ్లను నెత్తి మీద పెట్టుకుందామా..? ఆలోచించండి. కామారెడ్డికి వస్తున్న కేసీఆర్‌ను ఆశీర్వదించండి. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయి. కేసీఆర్ వచ్చిండు అంటే బ్రహ్మాండమైన అభివృద్ధి ప్రతి గ్రామంలో జరుగుతుంది. మీ పొలాలకు కాళేశ్వరం నీళ్లు వస్తాయి. ఇప్పటికే కాళేశ్వరం జలాలు మంచిప్ప దాకా వచ్చాయి. రాబోయే ఏడాదిలో మీదాకా తీసుకొచ్చే బాధ్యత నాది. మీ అందరి ఆశీర్వాదం కేసీఆర్‌కు ఇచ్చి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ హయాంలో వడ్ల రాశులు కనిపించాయా..?

పెద్దమల్లారెడ్డికి వస్తుంటే వడ్లు కుప్పలు కుప్పలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ హయాంలో ఇట్ల వడ్ల రాశులు కనిపించాయా..? గతంలో కరెంట్ కష్టాలు ఉండే. అన్ని మంచిగా చేసుకుంటుంటే ఇవాళ కాంగ్రెస్‌ళ్లకు మనసున పడుతలేదు. మళ్లా ఆగం చేసేందుకు యత్నిస్తున్నారు. ఈ రెండు టర్మ్‌ల్లో మంచి పనులు చేసుకున్నాం. సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం చేశాం. కాంగ్రెస్ పార్టీ బీడీ కార్మికులను పట్టించుకోలేదు. గతంలో పెన్షన్లు ఇవ్వకపోతే కాంగ్రెసోడిని అడిగినోడు లేడు. చేసింది లేదు. ఇవాళ ఇచ్చేతోని తిడుతున్నారు. నడిచే ఎద్దునే పొడుస్తం కానీ దున్నపోతును పొడవం కదా అంటున్నారు. మీకు కూడా వస్తాయి పెన్షన్లు, తెల్ల కార్డులు వస్తాయి. మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆర్. కలిసోచ్చే కాలానికి నడిచిచొచ్చే కొడుకు వస్తడట. అట్ల కేసీఆరే మీ దగ్గరికి వచ్చిండు కామారెడ్డికి. అన్నీ మీకు సౌలత్‌లు అవుతాయి. కాని పనేమీ ఉండదు. కాంగ్రెస్‌ను నమ్మి ఆగం కావొద్దు అని కేటీఆర్ సూచించారు.

మిగిలిన రుణమాఫీ మిత్తితో సహా కట్టించి ఇచ్చే బాధ్యత మాది : మంత్రి కేటీఆర్

మిగిలిన రుణమాఫీ మిత్తితో సహా కట్టించే బాధ్యత మాది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలోని పరిధిలోని బీబీపేట్‌లో నిర్వహించిన రోడ్డు షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

కరోనాతో రెండేండ్ల పాటు లక్ష కోట్లు నష్టం వచ్చింది. పిండి కొద్ది రొట్టెలాగా.. రుణమాఫీ రూ. 19 వేల కోట్లకు గానూ రూ. 14 వేల కోట్లు నిండింది. ఇంకా రూ. 5 వేల కోట్లు మిగిలింది. అది కూడా బరాబర్ ఇచ్చే బాధ్యత మాదే. దయచేసి ఎవరూ రందీ పెట్టుకోవద్దు. రూ. 2 వేల కోట్లు మిత్తి పైసలు కూడా బరాబర్ కట్టించే బాధ్యత మాది.. మా మీద భారం వేయం. రుణమాఫీ మొత్తం చేస్తాం అనే మాట మనవి చేస్తున్నా అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఎక్కడ చూసినా రోడ్లపై ధాన్యపు రాశులు

కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటో పోతే వార్త. ఇది వాస్తవం. కాంగ్రెసోళ్లు గతంలో ఆరు గంటల కరెంట్ అన్నరు.. ఎన్నడూ మూడు గంటలు దాటి ఇవ్వలేదు వ్యవసాయానికి. అర్ధరాత్రి వచ్చే కరెంట్ కోసం బావుల కాడికి పోయి ఆగమైన బతుకులు ఎన్నో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. పాము కాట్లు, తేలు కాట్లు. అర్ధరాత్రి బావుల కాడికి పోతుంటే నక్సలైట్లు అని పోలీసుళ్లు కాల్చి చంపిన రోజులను గుర్తుకు తెచ్చుకోండ్రి. కాంగ్రెస్ హయాంలో కేవలం కరెంట్ మాత్రమే కాదు.. ఎవుసం మాత్రమే నాశనం కాలేదు.. చెరువులో ఎండిపోయాయి. బోర్లలో నీళ్లు ఉండేవి కావు. మంచి నీళ్ల కోసం కిలోమీటర్లు నడిచే పరిస్థితి. ఎండిపోయిన వరితో సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు. మద్దతు ధర దొరికేది కాదు.. కొనుగోలు కేంద్రా ల్లేవు. ఇప్పుడు రోడ్లపై పుట్లకు పుట్లకు వడ్లు పండుతున్నాయి. ఇవాళ ఎక్కడ చూసినా రోడ్లపై ధాన్యపు రాశులు కనబడుతున్నాయి అని కేటీఆర్ తెలిపారు.

ఎవుసం తెలవని సన్నాసులకు ఓట్లేసి ఆగం అవుదామా.?

అసైన్డ్ భూముల మీద కూడా మీకే హక్కులు కల్పిస్తాం. కావాలంటే అమ్ముకోవచ్చు, పిల్లలకు ఇచ్చుకోవచ్చు. బ్యాంకులో ఆ భూమి కాగితాలు పెట్టి లోన్లు కూడా తీసుకోవచ్చు. అసైన్డ్ భూములు ఉన్న దళితులు, గిరిజనులకు మేలు జరుగుతది. రైతు, ఎద్దు, ఎవుసం తెలవని ఇలాంటి సన్నాసులకు ఓట్లేసి ఆగం అవుదామా.? లేదా కేసీఆర్‌ను గెలిపించుకుని ఎవుసం బాగు చేసుకుని, మన బతుకులను బాగు చేసుకుందామా? అనేది ఆలోచించి ఓటేయండి. కేసీఆర్ గెలిస్తే ప్రతి గ్రామానికి నిధుల వరద వస్తది. ముఖ్యమంత్రే మీ ఎమ్మెల్యే అయిన తర్వాత నిధులకు కొరత ఉండదు. వడ్లించేటోడు మీ వ్యక్తి అయిన తర్వాత బంతిలో ఎక్కడ కూర్చున్నా మూలుగు బొక్క పడుతది. ఫాల్తూ గాడు వచ్చి చెప్పే ఫాల్తూ మాటలు నమ్ముతారా..? గల్లీతో సంబంధం లేనోడికి.. ఢిల్లీ మాట వినేటోడి తోటి పనులు అవుతాయా..? కేటీఆర్ ప్రశ్నించారు.

కామారెడ్డికి కేసీఆరే స్వయంగా కదిలి వచ్చిండు

కలిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు వస్తరని చెప్తరు. అట్ల ఇవాళ కామారెడ్డికి కేసీఆరే స్వయంగా కదిలి వచ్చిండు. మరి కామారెడ్డికి కేసీఆర్ వస్తే మీకు ఏం డోఖా ఉంటదో ఆలోచించండి. అన్ని సౌలత్‌లు వస్తాయి. అన్ని పనులు జరుగుతాయి. నేను గెలుస్తా.. మావోళ్లు గెలిపిస్తరు అందులో మాకేం ఇబ్బంది లేదు కాని కేసీఆర్ వస్తే దశాబ్దాల దరిద్రం మొత్తం రెండేండ్లలో పీకుతది మా కామారెడ్డికి అని గోవర్ధన్ అన్నారు. మాకు గోదావరి నీళ్లు వస్తాయి. ప్రతి ఊరికి నిధులు వస్తాయి. ప్రతి మండలంలో కాలేజీలు వస్తాయి. అన్ని మంచిగా జరుగుతాయి. నేను సింగిల్ విండో చైర్మను నుంచి ఎమ్మెల్యేదాకా ఎదిగాను. కేసీఆర్ ఆశీర్వాదంతో కేబినెట్ ర్యాంకులో ప్రభుత్వ విప్‌గా ఉన్నా. సార్ దయ ఉంటే వేరే పదవికి కూడా వస్తది కానీ.. కామారెడ్డి బాగు పడాలని కేసీఆర్‌ను ఆహ్వానించానని తెలిపారు.

బండ్లగూడ అప్పా జంక్షన్ వద్ద 6.5 కోట్లు నగదును పోలీసులు స్వాధీనం

హైదరాబాద్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎన్నికల కోడ్ ప్రక టియలో భాగంగా పోలీసులు నగ టరంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీగా నగదును పట్టుక న్నారు. సుమారు 6.5 కోట్లు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బండ్లగూడ అప్పా జంక్షన్ వద్ద అధికారులు డబ్బులు పట్టుకున్నారు. ఆరు కార్లలో డబ్బులు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఖమ్మం జిల్లాకు చెందిన నేతకు సంబంధించిన నగదుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు బంగారు భవిష్యత్: ఎమ్మెల్సీ కవిత

జగిత్యాల, నవంబర్ 18: బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్సీ కవిత (ఓఒఅ ఐజీలతిబిష్ట్రజీ) అన్నారు. కారు గుర్తుతోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని, కాంగ్రెస్ పార్టీ వస్తే రాష్ట్రమంతా కటిక చీకట్లు అలముకుంటాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి 55 ఏళ్ల పాటు అవకాశం ఇస్తే ఏమీ చేయలేదని, ఇప్పుడు మరొసారి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ అడగడం విడ్డూరంగా ఉందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తరపున ఎమ్మెల్సీ కవిత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చెరువులు నిండినా, ఎండిపోయినా చేపలు అక్కడే ఉంటాయి. కప్పలు మాత్రమే చెరువు నుంచి బయటికి వెళ్తాయి. బీఆర్ఎస్ పార్టీ చేపల వంటిది. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కప్పల వంటి వాళ్లన్నారు. ఉద్యమ సమయంలో అధికారంలో లేనప్పుడూ కూడా బీఆర్ఎస్ ప్రజలతో ఉందని, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజల్లోనే ఉందని చెప్పారు.

బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే ప్రజలు గెలుస్తారని, బీజేపీ గెలిస్తే ఎవరికీ లాభం లేదని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అధికారం చెలాయించిన కాంగ్రెస్ తాగు, సాగు నీరు కూడా ఇవ్వలేదని, కాబట్టి మన గురించి మంచి ఆలోచన చేసే బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ నిధులు విడుదల కానివ్వకుండా ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఫిర్యాదు చేశారని విమర్శించారు. తెలంగాణ రాక ముందు పరిస్థితి ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో గమనించాలని కోరారు.

పదేండ్ల సీఎం కేసీఆర్ పాలనలో పుష్కలమైన సాగునీటి వనరుల వల్ల రాష్ట్రంలో ధాన్యపు భాండాగారంగా మారిందని చెప్పారు. దేశంలో తెలంగాణను సీఎం కేసీఆర్ నంబర్ వన్‌గా తీర్చిదిద్దారని, గతంలో పనుల కోసం తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లేవారని, ఇప్పుడు పనుల కోసం ఇతర రాష్ట్రాల వాళ్లు తెలంగాణకు వలస వచ్చే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.

టీడీపీ, కాంగ్రెస్ హయాంలో బీడీ కార్మికులను కనీసం గుర్తించలేదని, దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. కటాఫ్ డేట్‌తో సంబంధం లేకుండా ఎన్నికల తర్వాత బీడీ కార్మికులందరికీ రూ. 5 వేల పెన్షన్ వస్తుందని తెలిపారు. సౌభాగ్య లక్ష్మీ పథకం కింద పేద మహిళలకు నెలకు రూ. 3 వేల పెన్షన్ ఇవ్వాలని, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ రక్ష బీమా సౌకర్యం కల్పించాలని సీఎం కేసీఆర్ సంకల్పించారని వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్‌ను సబ్సిడీ కింద రూ. 400కే అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని పేర్కొన్నారు. రైతు బీమా మొత్తం పెంపు, సన్న బియ్యం పంపిణీ గురించి వివరించారు.

పల్లెల్లో ఆదరణ కోల్పోతున్న కమలం

-తుల ఉమా అధ్వర్యంలో బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 18:(నేటినిజం ప్రతినిధి): ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ పల్లెల్లో ఆదరణ కోల్పోతుంది.ఇటీవల బిజేపి పార్టీలో అన్యాయానికి గురైన సీనియర్ నాయకురాలు తుల ఉమా తీవ్ర మనస్తాపానికి లోనై మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఅర్ఎస్ పార్టీలో చేరారు.దీంతో వేములవాడ నియోజక వర్గంలోని బిజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బిఅర్ఎస్ పార్టీలో చేరుతున్నారు.ఈ సందర్భంగా శనివారం కథలాపూర్, మేడిపల్లి,చందుర్తి మండలంలోని దాదాపు 200 మంది బిజెపి పార్టీ కి రాజీనామా చేసి తులా ఉమా ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్ కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

అన ంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమం త్రి కేసిఆర్ తోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు.తమ నాయకురాలు తుల ఉమా నేతృత్వంలో బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.తదనంతరం తుల ఉమా మాట్లాడుతూ రాజకీయ పార్టీల కోసం కష్టపడి పనిచేసే నాయకులకు కేవలం ఒక్క బిఆర్ఎస్ పార్టీలోనే సరైన గుర్తింపు ఉంటుందన్నారు.ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో ముచ్చటగా మూడోసారి కేసిఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నారని హర్షం వ్యక్తం చేశారు.తన మీద నమ్మకంతో పార్టీలోకి వస్తున్న నాయకులు,కార్యకర్తలకు కొండంత అండగా ఉంటానని హామీ ఇచ్చారు.వేములవాడ లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ నెల 30న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తు పై ఓటు వేసి పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేటి కందం- నేటికి అందం

"పురుషులు దినోత్సవం బు"ను
సరియగు పద్ధతిన జగతి జరుపంగవలెన్!!

(నవంబర్ 19 అంతర్జాతీయ పురుషుల దినం..)

-రాధశ్రీ
సెల్:9494481210

2025 నాటికి 100 శాతం ఓడిఎఫ్ భారత లక్ష్యం నెరవేరేనా?!

(19 నవంబర్ "వరల్డ్ టాయిలెట్స్ డే" సందర్భంగా)

నేటి ఆధునిక నానో-డిజిటల్ యుగంలో సహితం ప్రపంచవ్యాప్తంగా సగం జనాభా, దాదాపు 4.2 బిలియన్ల అభాగ్యులు, ముఖ్యంగా బాలికలు, మహిళలు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య పరిసరాలకు దూరంగా ఉండడంతో పాటు 673 మిలియన్ల జనులు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయడం విచారకరం. 'నిశ్శబ్ద పారిశుద్ధ్య సంక్షోభం' రూపంలో బిలియన్ల ప్రజల ప్రధాన ఆరోగ్య సమస్యగా మరుగుదొడ్ల అలభ్యత నిలుస్తున్నది. పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల వసతులతో ప్రజారోగ్య భద్రత, కలుషితం కాని పోషకాహార లభ్యత, వ్యక్తిగత ఆరోగ్యం లాంటివి బాలికలకు, మహిళలకు జీవన వరాలుగా మారనున్నాయి. ఐరాస ప్రతిపాదించబడిన 'సస్టేనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ - 6' లక్ష్యాల ప్రకారం 2030 వరకు విశ్వ మానవాళిని బహిరంగ మలమూత్ర విసర్జణ రహిత (ఓపెన్ డిఫొకేషన్ ఫ్రీ, ఓడియఫ్) స్థితికి చేర్చాలని నిర్ణయించారు. మరుగుదొడ్డి ఒక సాధారణ సౌకర్యమే కాదు, దాని వల్ల కుటుంబ ఆరోగ్య సంరక్షణ, ఆత్మగౌరవ పరిరక్షణ, భయంకర అంటువ్యాధుల అదుపు జరుగుతుంది. టాయిలెట్స్ వినియోగం సాంఘీక, ఆర్థిక, పర్యావరణాలతో విడదీయరాని సంబంధాన్ని కలిగి ఉంటుంది.

ప్రపంచ మరుగుదొడ్ల దినం-2023 నినాదం:

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలని, మరుగుదొడ్డి కనీస అవసరమని సామాన్య ప్రజలు గుర్తించేలా వివరించే ప్రయత్నంలో భాగంగా ప్రతియేటా 19 నవంబర్ రోజున "ప్రపంచ మరుగుదొడ్ల దినం (వరల్డ్ టాయిలెట్స్ డే)" జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. 24 జూలై 2013న ఐరాస 193 సభ్యదేశాలు తీసుకున్న ఏకగ్రీవ తీర్మానం ప్రకారం "మార్పును వేగవంతం చేద్దాం(ఆక్సిలరేటింగ్ ఛేంజ్)" నినాదంతో 'ప్రపంచ మరుగుదొడ్ల దినం-2023' అధికారికంగా 19 నవంబర్‌న పాటించటం జరుగుతున్నది. వాతావరణ మార్పులతో వరదలు, భారీ వర్షాలు వచ్చినపుడు మరుగుదొడ్లు ధ్వంసం కావడం వల్ల అపరిశుభ్ర మరుగుదొడ్ల నీరు వరదనీటిలో కలిసి పలు అనారోగ్య సమస్యలకు, దీర్ఘకాలిక వ్యాధులకు కారణం కావడం జరుగుతున్నది.

అంటువ్యాధుల కట్టడి:

పారిశుద్ధ్యంలో భాగంగా స్వచ్ఛ త్రాగు నీరు, మరుగుదొడ్ల వాడకం, చేతులు శాస్త్రీయంగా శుభ్రం చేసుకోవడం, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల కోవిడ్-19, కలరా, టైఫాయిడ్, డిసెంట్రీ, సిస్టొసోమియాసిస్ లాంటి పలు ప్రాణాంతక అంటువ్యాధులు అదుపు చేయబడతాయి. మరుగుదొడ్లలోంచి విడుదలైన వ్యర్థ నీటిలో ఖనిజలవణాలు, శక్తి దాగి ఉంటాయి. ఈ వ్యర్థ జలాలను వ్యవసాయరంగంలో, హరితశక్తి ఉత్పత్తిలో వినియోగించడం శ్రేయస్కరం. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం లేదా 3 బిలియన్ల ప్రజలు సబ్బుతో చేతులు సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, సురక్షిత నీటి లభ్యతకు దూరంగా ఉండడం విచారకరం. పరిసరాల పరిశుభ్రత లోపించడంతో ప్రతియేటా 4.32 లక్షలు, ప్రతి రోజు 1000 మంది 5 ఏండ్ల లోపు పిల్లలు డయేరియా వ్యాధితో మరణిస్తున్నారు. దాదాపు 80 శాతం మరుగుదొడ్ల అపరిశుభ్ర నీటిని శుద్ధి చేయకుండానే వదులుతున్నారు.

నీటి కొరత సమస్య:

2050 నాటికి 5.7 బిలియన్ల ప్రజలకు తీవ్ర నీటి కొరత రానుందని అంచనా వేస్తున్నారు. పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా వ్యర్థనీటి నియంత్రణ, విసర్జిత మలమూత్ర నియంత్రణ, మునిసిపల్ ఘన వ్యర్థాల నియంత్రణ, వర్షనీటి నియంత్రణ, వ్యక్తిగత ఆరోగ్యం, చేతుల పరిశుభ్రత లాంటి పటిష్ట చర్యలు చేపట్టాలి. యునిసెఫ్ వివరాల ప్రకారం ప్రపంచంలో అత్యధికంగా భారత్‌కు చెందిన 620 మిలియన్ల ప్రజలు మరుగుదొడ్ల వసతులకు దూరంగా ఉన్నారు. దేశంలో నెలకొన్న అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం లాంటి సమస్యలు మానవాళి బతుకుదెరువుపై పలు విష ప్రభావాలకు కారణం అవుతున్నాయి. కలుషిత మలమూత్రాలు, పారిశుద్ధ్య లోపంతో బాలికలు, మహిళలు, శిశుమరణాలు, అంటువ్యాధులు, పోషకాహారలోపం, శరీర పెరుగుదల మందగించడం లాంటి అనారోగ్యాలు కలుగుతాయి.

100 శాతం ఓడిఎఫ్ భారత రాష్ట్రాలు:

దేశవ్యాప్తంగా సగం జనాభాకు అందుబాటులో లేని మరుగుదొడ్ల వసతులను ప్రాధాన్యతాక్రమంలో ఆ సౌకర్యాలను కల్పించాలనే సంకల్పంతో 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపట్టారు. ప్రస్తుతం 'స్వచ్ఛ భారత్ మిషన్ ఫేజ్-2' ద్వారా 75 శాతం గ్రామాల్లో(4.43 లక్షల గ్రామాలు) మరుగుదొడ్లను నిర్మించి ఓడిఎఫ్ గ్రామాలుగా విజయవంతంగా మార్చగలిగారు. ఈ పథకం కింద 2025 నాటికి అన్ని భారత గ్రామాలకు ఓడిఎఫ్ సౌకర్యంతో పాటు కుళాయి రక్షిత నీటి సౌకర్యం కల్పించడానికి కృషి కొనసాగుతోంది. అమృత్, స్మార్ట్ సిటీస్ మిషన్, నేషనల్ హెరిటేజ్ సిటీస్ డెవలప్‌మెంట్ అండ్ ఆగ్మెంటేషన్ యోజన (హృదయ్) లాంటి పథకాలతో జాతీయ స్థాయిలో పారిశుద్ధ్య రంగానికి, సమాజ ఆరోగ్యానికి బాటలు వేస్తున్నారు. పారిశుద్ధ్యరంగానికి పెట్టే ప్రతి రూపాయి ఖర్చుకు 6 నుండి 9 రెట్ల ప్రయోజనం చేకూరుతుందని అంచనా. నగరాలను ఓడియఫ్‌గా మార్చడానికి "స్వచ్ఛ భారత్ మిషన్ - అర్బన్" కారణమైంది. ఈ పథకం కింద నేటికి 4,715 పట్టణ స్థానిక సంస్థలు పూర్తిగా ఓడిఎఫ్‌గా ప్రకటించబడగా, 3,547 నగర సంస్థలు కమ్యూనిటీ టాయిలెట్స్ సౌకర్యాలను కలిగి ఉన్నాయి. భారతదేశంలో 2001 సంవత్సరంలో 36.41 శాతం కుటుంబాలకు మాత్రమే అందుబాటులో ఉన్న మరుగుదొడ్డి సౌకర్యం నేటి వరకు గణనీయంగా పెరగడం శుభపరిణామం. తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, గోవా, గుజరాత్, హిమాచల్, దాద్రా నగర్ హవేలి, జె అండ్ కె, లడక్, పుదుచ్చేరి, సిక్కిమ్, త్రిపుర, కేరళ, మిజోరమ్, లక్షద్వీప్‌లలో 100 శాతం మరుగుదొడ్ల వసతులు ఏర్పడ్డాయి.

మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా నరేంద్ర మోదీ ప్రకటన చేస్తూ భారతదేశ గ్రామీణ ప్రాంతాలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా (ఓడియఫ్) రూపాంతరం చెందాయని 'క్లీన్ ఇండియా' పేరుతో సగర్వంగా ప్రకటించారు. భవిష్యత్ ప్రపంచానికి నైపుణ్య యువతను అందించగల యువభారతదేశంలోని సకల జనులు ఆరోగ్యకర వాతావరణంలో శారీరక మానసిక వికాసంతో విద్యావంతులుగా ఎదిగి, సమగ్ర దేశ ప్రపంచాభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆశిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

వైభవంగా శ్రీ సత్య సాయిబాబా జయంతి వేడుకలు ప్రారంభం

అమరావతి, నవంబర్ 18: ప్రపంచ ప్రసిద్ధి చెందిన పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా 98వ జయంతి వేడుకలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తులు భారీగా తరలివచ్చారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా జయంతి నవంబర్ 23ను పురస్కరించుకొని, ప్రతి ఏటా నవంబర్ 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

ఇందులో భాగంగా మొదటి రోజు వేణుగోపాలస్వామి రథోత్సవం నిర్వహించారు.

ముందుగా శ్రీ సత్యసాయి ట్రస్ట్ అధినేత రత్నాకర్, స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి పలువురు పుర ప్రముఖులు, సాయిబాబా ట్రస్ట్ సభ్యులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రశాంతి నిలయం ప్రధాన ద్వారం వద్ద ప్రముఖులంతా రథాన్ని లాగి, రథోత్సవాన్ని ప్రారంభించారు. అక్కడి నుంచి నుంచి సత్యమ్మ గుడి వరకు శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గల బాబా భక్తులు, వివిధ వేషధారణలో, వివిధ రూపాలలో ప్రదర్శనలు, కోలాటాలు, నృత్యాలు, సాంప్రదాయ నృత్యాలు భక్తులను అలరించాయి. ప్రధానంగా భారతదేశంలోని ఆయా రాష్ట్రాలలో గల సాయిబాబా భక్తులు తమ ప్రత్యేకమైన వస్త్రధారణ, అలంకరణ, వేషధారణ లతో పుట్టపర్తి వీధుల్లో ప్రదర్శించడం కనువిందు చేశాయి. ప్రధానంగా నెమలి పింఛన్లు, కమలం ఆకారంలో అలంకారం, గురువయ్యల నృత్యం, లంకేయుల నాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

వీఆర్ఏలకు వెంటనే జీతాలు విడుదల చేయాలి

-జీతాలు లేక వీఆర్ఏలు ఆత్మహత్యలు చేసుకుంటున్నఉద్యోగులు

-జీతాలు విడుదల చేయకపోవడం దుర్మార్గం

- జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్

జోగులాంబ గద్వాల నవంబర్ 18(ఎక్స్ ప్రెస్ న్యూస్);వీఆర్ఏలను రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి ఇతర డిపార్ట్మెంటులకు సర్దుబాటు చేసిన తర్వాత నుంచి ఇప్పటివరకు నాలుగైదు నెలలు కావస్తా ఉన్న జీతాలు విడుదల చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ అన్నారు. శనివారం గద్వాల లో మీడియా తో మాట్లాడుతూ జీతాలు లేక కుటుంబాన్ని పోషణకు మరియు ప్రతిరోజు ఆఫీసులకు వెళ్ళుటకు చార్జీలకు డబ్బులు లేక కూడా కొందరు వీఆర్ఏలు తెలంగాణ వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నర్ని ఆందోళన వ్యక్తం చేసారు. కొందరైతే మరికొందరు అప్పులు తీసుకొని జీతాలు లేక తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నారని తట్టే మహేష్ ఆవేదన వ్యక్తం చేసారు. అదేవిధంగా కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న నాలుగు కోట్ల ప్రజలు మా కుటుంబమే అని ఆ కుటుంబానికి పెద్ద సీఎం కేసీఆర్ అని కల్వకుంట్ల తారక రామారావు అన్నారు కదా అని గుర్తు చేస్తూ మరి నాలుగైదు నెలలుగా ఈ వీఆర్ఏలకు జీతాలు లేక ఇబ్బందులు పడతా ఉంటే తెలంగాణకు పెద్ద దిక్కు అయినటువంటి సీఎం కేసీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. కాబట్టి ప్రభుత్వానికి వీఆర్ఏలపైన చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం వెంటనే వీఆర్ఏ లకు జీతాలు విడుదల చెయ్యాలని డిమాండ్ చేసారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన ఏఈ డి ఈ, అదే విధంగా కలెక్టర్ స్పందించి వాళ్లకు ఐడి నెంబర్ ఇవ్వగలరని తట్టే మహేష్ డిమాండ్ చేశారు.

'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' ను జెండా ఊపి ప్రారంభించిన ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ. ఎస్.అబ్దుల్ నజీర్

న్యూఢిల్లీ, నవంబర్ 18:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత ప్రభుత్వం చేపట్టిన బృహత్ ప్రజా కార్యక్రమం 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' ప్రారంభోత్సవానికి గుర్తుగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్, శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ అల్లూరి సీతారామరాజు జిల్లా పెదలబుడు పంచాయతీ పరిధిలోని అరకులోయ రవ్వలగూడలో బుధవారం 'విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర' (ఐఈసీ) ప్రచారవాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.

అరకులోయలో ఎఇఅ ప్రాచార వాహనాలు (వ్యాన్లను) జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆంధ్రప్రదేశ్ గవర్నర్, శ్రీ. గా. అబ్దుల్ నజీర్,

ఆదివాసీల దుస్థితి, వారిపై జరిగే దోపిడీని గుర్తించేలా బ్రిటిష్ ప్రభుత్వాన్నిఎదిరిస్తూ భగవాన్ బిర్సా ముండా జరిపిన స్ఫూర్తిదాయక పోరాటానికి కు ఘనంగా నివాళు లర్పించిన గవర్నర్, భగవాన్ బిర్సా ముండా గిరిజనులను వారి సాంస్కృతిక మూలాలను అర్థం చేసుకోవడానికి ఐక్యతను పాటించమని ప్రోత్సహించారని అన్నారు. ఆదివాసీల వాదాన్ని చేపట్టమే కాకుండా గిరిజన ఆత్మాభిమానాన్ని పునరుద్ధరించడానికి కృషి చేసిన మహనీయుడు బిర్సాముండా అని కొనియాడారు. ఈ సందర్భంగా బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి పోరాడిన విప్లవ స్వాతంత్ర్య సమరయోధుడు 'మన్యం వీరుడు' అల్లూరి సీతారామరాజు త్యాగాన్ని కూడా గవర్నర్ గుర్తు చేసుకున్నారు.

భగవాన్ బిర్సా ముండా జన్మస్థలమైన జార్ఖండ్‌లోని ఖుంటి నుండి 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'ను ప్రధాని ప్రారంభించడంతో పాటు గణనీయమైన గిరిజన జనాభాతో దేశవ్యాప్త వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అనేక ప్రాంతాలలో ప్రారంభించారు.

ప్రారంభంలో, యాత్ర -అల్లూరి సీతారాం రాజు జిల్లా, పార్వతీపురం మన్యం - గణనీయమైన గిరిజన జనాభాను కలిగి ఉన్న ఈ రెండు జిల్లాలలో సాగనుంది. వివిధ పథకాలకు అర్హులైనప్పటికీ ఇంతవరకు సరైన లబ్ధి పొందని బలహీన వర్గాలకు ప్రభుత్వ పతకాలు చేరువ చేయడమే ఈ యాత్ర లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్, పార్వతీపురం మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురంలో, జిల్లా కలెక్టర్, శ్రీ నిశాంత్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు, భారత ప్రభుత్వ డైరెక్టర్ ఫైనాన్స్ శ్రీ శోబిత్ గుప్తా కార్యక్రమంలో పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రారంభం సందర్భంగా, పిఎం ముద్ర, పిఎం ఉపాధి కల్పన కార్యక్రమం (ఖఓఇఉఖ), ఉజ్వల పథకం ఇంకా మహిళా సాధికారతకు ఆర్థిక సహాయం కింద అర్హులైన వ్యక్తులకు ప్రయోజనాలు అందుతాయి.

ఈ సందర్భంగా అధికారులు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రతిజ్ఞ చేయించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం జిల్లా ఎల్విన్ పేట, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో ఐఈసీ ప్రచార వాహనాన్ని తరలించనున్నారు.(ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్) వ్యాన్‌లు, దేశం వృద్ధి ఇంకా శ్రేయస్సు కోసం భాగస్వామ్య నిబద్ధతతో, మరింత సమగ్రమైన, అభివృద్ధి చెందిన భారతదేశ దిశగ ప్రముఖ కేంద్ర పథకాలను అభివృద్ధి పదాన ? ఒక ముఖ్యమైన అడుగుగా ప్రచారం చేస్తాయి.

హిందీ భాషతో పాటు అన్ని రాష్ట్రాల అధికారిక భాషలలో ఆడియో విజువల్స్, కరపత్రాలు, సమాచార పుస్తకాలు ఇంకా ఫ్లాగ్‌షిప్ స్టాండీల ద్వారా సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి ఎఇఅ వ్యాన్‌లు రూపొందించారు.

పథకాల లబ్ధిదారుల అనుభవాన్ని పంచుకోవడం, ప్రగతిశీల రైతులతో పరస్పర చర్య, ఆయుష్మాన్ కార్డ్, జల్ జీవన్ మిషన్, జన్ ధన్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన, ఓడిఎఫ్ ప్లస్ హోదా వంటి పథకాలలో 100% సంతృప్తిని సాధించిన గ్రామ పంచాయతీల విజయాల వేడుకలు వంటి ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు. , అక్కడికక్కడే క్విజ్ పోటీలు, డ్రోన్ ప్రదర్శన, ఆరోగ్య శిబిరాలు, మేరా యువ భారత్ వాలంటీర్ నమోదు మొదలైనవి క్షేత్ర కార్యక్రమాల భాగంగా ఉంటాయి.

దేశవ్యాప్త ప్రచారం, హమారా సంకల్ప్ వికసిత్ భారత్, బృహత్ ప్రజా సంపర్క కార్యక్రమాల్లో ఒకటి, కేంద్రీకృత కార్యక్రమాలతో ప్రజలను చేరుకోవడం, వారికి అవగాహన కల్పించడం, ఇంకా పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, విద్యుత్ కనెక్షన్ల అందుబాటు వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందించడం ద్వారా 2 నెలల పాటు ఈ ప్రచారం కొనసాగుతుంది. వంటగ్యాస్ సిలిండర్లు, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, నమ్మకమైన ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీరు మొదలైనవి ఇతర ప్రచార అంశాలు.

ఇది చివరికి 25 జనవరి 2024 నాటికి దేశంలోని ప్రతి జిల్లాను చుట్టి రావడం ద్వారా 2.55 లక్షల గ్రామ పంచాయతీలు ఇంకా 3,600 కంటే ఎక్కువ పట్టణ స్థానిక సంస్థలను ప్రభావితం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

మొత్తం ప్రచారం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా ఇంకా స్థానిక అధికారుల చొరవతో, తత్సంబంధ బాధ్యతలతో మొత్తం ప్రభుత్వ ప్రతిష్టాత్మక విధానంగా అమలు అవుతుంది.

రాష్ట్రంలో చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

అమరావతి, నవంబర్ 18:రాష్ట్రంలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడంతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే రైతులు పండించిన చిరుధాన్యాలు (రాగులు, జొన్నలు) ఉత్పత్తులను మద్దతు ధరకు సేకరించి, తిరిగి వాటిని పీడీఎస్‌లోకి తీసుకొచ్చి లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తోంది. తాజాగా కొర్రలను సైతం కొనుగోలు చేసి పీడీఎస్‌లో పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేసింది.

ఈ సీజన్‌లో పౌరసరఫరాల సంస్థ ద్వారా 750 కొనుగోలు కేంద్రాల్లో సుమారు 60వేల టన్నులకు పైగా చిరుధాన్యాల సేకరణకు సమాయత్తం అవుతోంది. రాష్ట్రంలోని రైతులను చిరుధాన్యాల సాగువైపు నడిపించేలా సీఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో పండించే చిరుధాన్యాలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తోంది. గత రబీ సీజన్‌లో పౌరసరఫరాల సంస్థ రాగులు, జొన్నల సేకరణకు శ్రీకారం చుట్టింది.

ఈ క్రమంలోనే కొర్రలకు కూడా మద్దతు ధర ఇవ్వాలంటూ సీఎం వైఎస్ జగన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం చిరుధాన్యాల్లో రాగులు, జొన్నలు, మొక్కజొన్న, సజ్జలకు మాత్రమే మద్దతు ధర ప్రకటిస్తోంది. కానీ, సీఎం జగన్ విజ్ఞప్తితో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఖరీఫ్ సన్నద్ధతపై జాతీయ స్థాయి పౌరసరఫరాల శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో రాగులకు ఇచ్చే మద్దతు ధర క్వింటా రూ. 3,846కే కొర్రలు కూడా కొనుగోలు చేసుకునేందుకు అనుమతిచ్చింది.

ఇక జొన్నలను క్వింటా మద్దతు ధర రూ.3,225గా నిర్ణయించింది. ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రాగులు, జొన్నల పంపిణీ ప్రారంభించింది. తాజాగా కొర్రలు కూడా అందించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఏపీలో పీడీఎస్ వినియోగానికి ఏడాదికి రూ. 1.80 లక్షల టన్నుల చిరుధాన్యాలను సేకరించాల్సి ఉంది. వీటిలో రాగులు అత్యధికంగా ఏడాదికి 89,760 టన్నుల అవసరం కాగా, మిగిలినవి జొన్నలు, కొర్రలు పంపిణీ చేస్తారు.

ఏపీలో రాగులు, జొన్నలు, కొర్రలు పంటల విస్తీర్ణం తక్కువగా ఉండటంతో ఖరీఫ్‌లో రైతుల నుంచి సుమారు 60వేల టన్నుల వరకు సేకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిగిలిన 1.20లక్షల టన్నులను ఎఫ్‌సీఐ నుంచి సేకరించనున్నారు. సెప్టెంబర్ చివరి వారం నుంచి కొర్రలు, అక్టోబర్ చివరి వారం నుంచి రాగులు, జొన్నలు సేకరించనున్నారు. చిరుధాన్యాల పంపిణీని తొలి దశలో రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పౌర సరఫరాల శాఖ ప్రారంభించింది.

కార్డుదారుల ఇష్టపకారం ఉచితంగానే బియ్యం బదులు రెండు కిలోల రాగులు, జొన్నలు అందిస్తోంది. రాష్ట్రంలో తక్కువ విస్తీర్ణంలోనే ఈ పంటలు సాగవుతున్నాయి. ఫలితంగా తక్కువ ఉత్పత్తులు వస్తున్నాయి. అందుకే వెనుకబడిన జిల్లాలను ప్రాధాన్యంగా ఎంపిక చేసుకున్నారు. ధాన్యం సేకరణ మాదిరిగానే చిరుధాన్యాలను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుంది. వ్యవసాయ క్షేత్రం నుంచి గోడౌన్లకు తరలించే వరకు స్వయంగా ప్రక్రియను చేపడుతోంది. రైతే స్వయంగా తరలిస్తే మద్దతు ధరతోపాటు- గోనె సంచులు, హమాలీ, రవాణా ఖర్చులు సైతం చెల్లిస్తోంది.

20వ తేదీ నుంచి పలు రైళ్ళు రద్దు

అమరావతి, నవంబర్ 18: విజయవాడ, గుంతకల్ మధ్య రైలుమార్గాల్లో మరమ్మతుల కారణంగా తిరుపతి, బిట్రగుంట వైపు వెళ్లే పలు రైళ్లు ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేది వరకు రద్దు చేసినట్లు దక్షిణ రైల్వే ప్రకటించింది. ట్రైన్ నెం.17237 బిట్రగుంట-డా.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్, నెం.17238 డా.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-బిట్రగుంట రైళ్లు ఈ నెల 20 నుంచి 24వ తేది వరకు రద్దయ్యాయి. రైలు నెం.07659 తిరుపతి-కాట్పాడి, రైలు నెం.07582 కాట్పాడి-తిరుపతి స్పెషల్ ప్యాసింజర్ రైళ్లు ఈ నెల 20 నుంచి 26వ తేది వరకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అదేవిధంగా ట్రైన్ నెం.06417 కాట్పాడి -జోలార్‌పేట, ట్రైన్ నెం.06418 జోలార్‌పేట-కాట్పాడి మెమో రైళ్లు ఈ నెల 20 నుంచి 26 వరకు, అలాగే ట్రైన్ నెం.06411 అరక్కోణం-కడప, ట్రైన్ నెం.06401 కడప-అరక్కోణం స్పెషల్ మెమో రైళ్లు ఈ నెల 20 నుంచి 26వ తేది వరకు రద్దయ్యాయి.ఇదిలావుండగా ట్రైన్ నెం.16854 విల్లుపురం-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20 నుంచి 26వ తేది వరకు తిరుపతికి బదులుగా కాట్పాడి వరకు మాత్రమే నడుస్తుంది. అలాగే, ట్రైన్ నెం.16853 తిరుపతి-విల్లుపురం ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20 నుంచి 26వ తేది వరకు తిరుపతికి బదులు కాట్పాడి నుండి బయలుదేరుతుంది.

ఈనెల 22న ఖమ్మంలో జరిగే యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయండి

- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

ఖమ్మం, నవంబర్ 18:(నేటినిజం ప్రతినిధి): యాదవ కురుమలను మాయ మాటలతో నమ్మకద్రోహంతో మోసం చేసిన కెసిఆర్ ను గద్దెదించాలని సంకల్ప దీక్షతో ఈనెల 22న పొంగులేటి క్యాంప్ ఆఫీస్ పక్కన ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఖమ్మం నియోజకవర్గం యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని ఈ కార్యక్రమంలో యాదవులు, కురుమలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మచ్చా శ్రీనివాసరావు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, కార్పొరేటర్ పల్లెబోయిన భారతి- చంద్రం పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ ఆఫీసులో ఈనెల 22న జరిగే యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం కరపత్రంను ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం జరిగిన సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల సంఘాలు, ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని గొర్రెలకు ఇన్సూరెన్స్, ఎన్సీడీసీ, బ్రీడింగ్ ర్యామ్ ర్యామ్ లామ్స్ లాంటి స్కీములు ద్వారా గొర్రెల మంజూరు చేయడం జరిగిందని ఈనాడు గొర్రెలు ఇస్తానని డీడీలు కట్టించుకుని మోసం చేసిన కేసీఆర్, కార్పొరేషన్ పరిధిలో గొర్రెలకు బదులు పాడి గేదెలు ఇస్తానని వాగ్దానం చేసిన కేసీఆర్ నమ్మకద్రోహం చేశారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఇచ్చిన స్ఫూర్తితో మలిదశ తెలంగాణ పోరాటంలో అగ్ర భాగాన నిలిచిన యాదవ కురుమలను తెలంగాణ వచ్చాక నమ్మకద్రోహం చేసి, గొర్రెల పంపిణీ పథకం అడ్డుపెట్టుకొని వందల కోట్ల రూపాయలు దోచుకున్నాడని, ఇలాంటి నిరంకుశత్వ కెసిఆర్ ని ఓడించడమే లక్ష్యంగా యాదవ కురుమలంతా ఏకతాటిపైకి రావాలని వక్తలు పిలుపునిచ్చారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మలీదు జగన్, మలీదు వెంకటేశ్వర్లు, చేతుల నాగేశ్వరరావు, పెద్ద పాపారావు, బమ్మిడి శ్రీనివాస్, మారుతి, బీరేష్, చింతల ఉపేందర్, పల్లెబోయిన రవి, దొంగల సీతారాములు, అంగడాల నరసింహారావు, దాసరి శివ, జోన బోయిన పాపయ్య, దొంతబోయిన నరసింహారావు, పొదిలి ఆదినారాయణ, గుంటి వెంకన్న, బొలిగొర్ల తిరుమలరావు, కాల్వ నరసింహారావు, పొదిలి భూపతి, పొదిలి ఉపేందర్, పల్లె బోయిన శ్రీనివాసరావు, బట్ట కోటయ్య, బాతుల సుధాకర్, ఏరే మల్లేశం, దొంతబోయిన ఉపేందర్, రఘురాం తదితరులున్నారు.

మందారం సాహిత్య సమితి
కీ॥శే॥ దారం శ్రీధర్‌రావు స

అబద్ధపు హామీలలో ప్రపంచ రికార్డ్ కెసిఆర్ దే - అమిత్ షా

గద్వాల్, నవంబర్ 18: కేసీఆర్ అబద్ధహామీల్లో ప్రపంచ రికార్డు సృష్టించారని, బీఆర్ఎస్కు వీఆర్ఎస్ ఇవ్వక తప్పదని, రిటైర్ మెంట్ కాలం వచ్చిందని కేంద్ర హోం మంత్రి అమిత్షా చెణుకులు చెరిగారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు లక్ష్యంగా మాటలు తూటాలు పేల్చారు. తెలంగాణ జోగులాండ గద్వాల జిల్లా కేంద్రంలో బీజేపీ ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభలో అమిత్షా అమితోత్సాహంగా ప్రత్యర్థి పార్టీలను తూర్పార బట్టారు. గద్వాల సభలో అమిత్ షా మాట్లాడుతూ, తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని వివరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీలకు తీవ్ర అన్యాయం చేశాయని , బీజేపీకి అవకాశం ఇస్తే బీసీనే సీఎం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

కేసీఆర్ తాను ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదు. జోగులాంబ ఆలయం అభివృద్ధికి రూ.100 కోట్లు ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారని, ప్రధాని మోదీ రూ.70 కోట్లు మంజూరు చేస్తే.. ఒక్కరూపాయి ఖర్చు చేయలేదు. గద్వాల పేదలకు 500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని ఇవ్వలేదు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వకుండా కేసీఆర్ మోసం చేశారు. అబద్ధపు మాటలతో కేసీఆర్ ప్రజల్ని మోసం చేస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. తెలంగాణలో బీఆర్ఎస్ టైం అయిపోయింది.. బీజేపీ టైం వచ్చింది. డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తే తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతుంది'' అని అమిత్ షా ఊరించారు.

"కేసీఆర్ హయాంలో స్కామ్లు ఎన్నో వెలుగులోకి వచ్చాయి. మిషన్ భగీరథ, కాళేశ్వరం, మద్యం కుంభకోణాలు వెలుగు చూశాయి. దేశంలోనే కేసీఆర్ ప్రభుత్వం అత్యంత అవినీతి ప్రభుత్వం. దళితుడ్ని సీఎం చేస్తానని కేసీఆర్ మోసం చేశారు అని అమిత్షా ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇక కాంగ్రెస్ పార్టీ తెలుగు రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేసింది. కాంగ్రెస్ హయాంలో ఉమ్మడి ఏపీకి రూ. 2 లక్షల కోట్లు ఇస్తే.. కేవలం తెలంగాణకే మోదీ ప్రభుత్వం రూ.2.5 లక్షల కోట్లు ఇచ్చింది. కానీ, కేసీఆర్ ప్రభుత్వం నిధుల్ని వినియోగించలేదు" అని అమిత్ షా ఆరోపించారు.

"కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం అంతా ఒక్కటే. కాంగ్రెస్, బీఆర్ఎస్లు బీసీలకు టికెట్లు ఇవ్వలేదు. ఇవి బీసీ వ్యతిరేక పార్టీలు. బీజేపీతోనే బీసీలకు న్యాయం జరుగుతుంది. బీజేపీకి ఓటేస్తే.. బీసీని సీఎం చేస్తాం. ఒక బీసీని ప్రధానిని చేసిన పార్టీ బీజేపీ. కేంద్రంలో 20 మందికిపైగా ఓబీసీలను మంత్రులను చేశాం. తెలంగాణలో అధికారంలోకి వస్తే 4 శాతం ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తాం. ఆ రద్దు రిజర్వేషన్లు ఎస్టీలకు, ఓబీసీలకు ఇస్తాం అని అమిత్షా రెచ్చిపోయారు.

తెలంగాణలో నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ సర్కారు చెలగాటమాడుతోంది. పేపర్ లీకేజీతో ప్రవళిక అనే యువతి ఆత్మహత్య చేసుకుంది. ఐదేళ్లలో రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తాం అని ఊరించి నిరుద్యోగులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసగించిందని అమిత్షా ఆవేశం వ్యక్తం చేశారు.

ఇక ఎంఐఎంకి లొంగిపోయి.. తెలంగాణ విమోచన దినోత్సవం జరపడం లేదు. బీజేపీ అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవంగా నిర్వహిస్తాం. బీజేపీ అభ్యర్థులకు గెలిపించండి. బీజేపీని గెలిపిస్తే.. అయోధ్య రామ మందిరంలో ఉచిత దర్శనం కల్పిస్తాం" అని అమిత్ షా రామభక్తులను ఊరించారు.

జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత తిరుపతి కమిషనరేట్ ఆదాయం 300 శాతం పెరిగిందని ప్రకటించిన కేంద్ర ఆర్థిక మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 18:కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఈరోజు తిరుపతి అజిఎస్టి కమిషనరేట్లోని జిఎస్టి భవన్కు భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా వర్చువల్ గా ప్రసంగించారు. కొత్త జిఎస్టి భవన నిర్మాణం ద్వారా మౌలిక సదుపాయాల ఏర్పాటు ; పన్ను నిర్వహణలో సామర్థ్యాన్ని పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబిస్తుంది.

ఈ కార్యక్రమానికి రెవెన్యూ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ మల్హోత్రా కూడా హాజరయ్యారు.

ఇంకా ఆహుతుల్లో శ్రీ సంజయ్ కుమార్ అగర్వాల్, ఛైర్మన్-సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు ; కస్టమ్స్ (అఃఏఐ); శ్రీ వివేక్ రంజన్ జోనల్ సభ్యులు, అఃఏఐ; శ్రీ సంజయ్ పంత్, చీఫ్ కమిషనర్ సిజిఎస్టి, కస్టమ్స్, విశాఖపట్నం జోన్; శ్రీ శిశిర్ బన్సల్, అఖచిఆ హైదరాబాద్ రీజియన్, ంఆఉ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ మేనేజ్మెంట్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీస్ ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రసంగిస్తూ, అజిఎస్టి ; కస్టమ్స్ వైజాగ్ విభాగానికి భూమి పూజ ; మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం జరిగిన సందర్భంగా అభినందనలు తెలిపారు;

జోన్ ఆదాయంలో సానుకూల ధోరణులను కొనసాగిం చాలని ప్రోత్సహించారు. పన్ను చెల్లింపుదారులకి అనుకూలమైన సులభతర పద్ధతులను మెరుగు చేయవలసిన అవసరాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి ఎత్తిచూపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జిఎస్టి సేవా కేంద్రాల ద్వారా బయోమెట్రిక్ ఆధారిత ఆధార్ ప్రమాణీకరణకు ఆమోదం లభించిందని ప్రకటించారు. తిరుపతి కమిషనరేట్కు జీఎస్టీ ఆదాయం రూ. 8,264 కోట్లు, గతేడాది సెప్టెంబరు 2023 వరకు రూ. 5,019 కోట్లు మాత్రమే . కమిషనరేట్ ఇటీవలి కొన్ని సంవత్సరాలలో జిఎస్టి విధానంలో 300% ఆకట్టుకునే వృద్ధిని నమోదు చేస్తూ చాలా పురోగతిని సాధించింది. ఈ అద్భుతమైన పురోగతికి ప్రధాన కారణం ప్యాసింజర్ వాహనాలు, సిమెంట్ ; ఆటోమోటివ్ బ్యాటరీల తయారీ పరిశ్రమల వృద్ధి.

ప్రత్యక్ష ప్రసారమాధ్యమం ద్వారా ప్రసంగిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ శంకుస్థాపనకు భూమి పూజ, శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సిబిఐసి ఛైర్మన్ శ్రీ సంజయ్ కుమార్ అగర్వాల్తన వర్చువల్ ప్రసంగంలో, శ్రీ మల్హోత్రా, తిరుపతి కమిషనరేట్; జరిగిన భూమి పూజ సందర్భాన్ని అభినందిస్తూ, వరోక్ష వన్నులు, కన్నమ్స్నుఖ చేపడుతున్న వివిధ మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులను కూడా అభినందిస్తూ, ఆదాయ వృద్ధి చట్ట పరిధిలో జరగాల్సిన అన్ని విషయాలను పరస్పరం సహకరించుకోవాలని అన్నారు.

ప్రాసిక్యూషన్కు సంబంధించిన విషయాలను వేగవం తం చేయాలి; సమయానికి తార్కిక ముగింపుకు తీసుకురావాలి. శ్రీ మల్హోత్రా కూడా వన్ను చెల్లింపుదారుల కోసం ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగంపై దృష్టి సారించాలని అధికారులందరినీ కోరారు.

ఈ సందర్భంగా శ్రీ సంజయ్ కుమార్ అగర్వాల్ తన ప్రసంగంలో శాఖాధికారులు చేస్తున్న కృషిని ప్రశంసించారు; మౌలిక సదుపాయాల కల్పనకు సీబీఐసీ చేపడుతున్న ప్రయత్నాలను ఎత్తిచూపారు. జిఎస్టి; కస్టమ్స్ ఆదాయాలు పన్నుల ఎగవేతను అరికట్టడానికి; ఆదాయానికి లీకేజీలను అరికట్టడానికి, ముఖ్యంగా నకిలీ ఐటిసిని గుర్తించడం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడంలో సిబిఐసి బృంద పాత్రను అభినందిస్తూ, ఇది అధికారుల నిబద్ధతకు నిదర్శనమని శ్రీ అగర్వాల్ అన్నారు.

సిబిఐసి ద్వారా ఏర్పాటు మౌలిక సదుపాయాల కల్పనపై శ్రీ అగర్వాల్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో కార్యాలయాల నిర్మాణానికి 54 ప్రతిపాదనలతోపాటు రూ. 2,200 కోట్లు మంజూరు అయ్యాయి;

నివాస గృహాల నిర్మాణం లేదా పునరుద్ధరణ కోసం 9 ప్రతిపాదనలపై ప్రభుత్వం రూ. 640 కోట్లు మంజూరు చేసింది. ఇవి పెద్ద ఏర్పాటు మాత్రమె కాదు, గణనీయమైన పురోగతి అని ; సిబిఐసి ఈ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి నిశితంగా పర్యవేక్షిస్తోంది అని చెప్పారు.

కొత్త జిఎస్టి భవన్ ఆవశ్యకతపై జోనల్ సభ్యులు శ్రీ వివేక్ రంజన్ ప్రసంగిస్తూ సిజిఎస్టి తిరుపతి కమిషనరేట్ ఆదాయం వార్షికంగా రూ. 2017-18 ఆర్థిక సంవత్సరానికి 2,815 కోట్ల నుంచి 2022-23లో రూ.8,275 కోట్లకు దాదాపు 3 రెట్లు ;అంఉఖీ 19.7% పెరుగుదలను ఈ మార్పు ప్రతిబింబిస్తుంది. అదేవిధంగా, పన్ను చెల్లింపుదారుల సంఖ్య ఈ ఆరు సంవత్సరాలలో 22,400 (31.10.2017 నాటికి) నుంచి 57,481 (30.10.2023 నాటికి)కి గణనీయంగా పెరిగింది, ఇది 2.5 రెట్ల గొప్ప అంఉఖీ 17% పెరుగుదలను నమోదు చేసింది.

ఈ ఆరేళ్లలో జోనల్ రెవెన్యూ వసూళ్లలో కమిషనరేట్ సహకారం 26% నుంచి 36%కి పెరిగిందని శ్రీ రంజన్ తెలిపారు. అదేవిధంగా, తిరుపతి కమిషనరేట్లోని పన్ను చెల్లింపుదారుల సంఖ్య ఈ ఆరేళ్లలో జోనల్ బేస్లో 29% నుంచి 33%కి పెరిగింది.

తిరుపతి సెంట్రల్ జిఎస్టి కమిషనరేట్, తిరుపతి ;దాని పరిసర ప్రాంతాల ఆర్థిక కార్యకలాపాలను సులభతరం చేయడంలో ;సమ్మతిని నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

కొత్త కార్యాలయ భవనం అంకితభావంతో పనిచేసే అధికారులకు అత్యాధునిక కార్యస్థలాన్ని అందించడమే కాకుండా మొత్తం పన్ను చెల్లింపుదారుల అనుకూల అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. తిరుపతి సీజీఎస్టీ కమిషనరేట్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 36.11 కోట్ల అంచనాతో 18 నెలల్లో పూర్తిచేసేట్టు కేంద్ర ప్రభుత్వ మౌలిక వసతుల నిర్మాణ సంస్థ చేపట్టనుంది . బేస్మెంట్, గ్రౌండ్ ప్లస్ ఐదు అంతస్తులతో కూడిన భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత తిరుపతి కేంద్ర జిఎస్టి కమిషనరేట్ కార్యాలయం, తిరుపతి కేంద్ర జిఎస్టి డివిజనల్ ఆఫీస్తో పాటు స్థానిక రేంజ్లు, తిరుపతి ఆడిట్ సర్కిల్, కస్టమ్స్ ప్రివెంటివ్ డివిజన్ ;ప్రధాన అకౌంట్స్ ఆఫీసర్ కార్యాలయంతో పాటు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ల విశ్రాంతి భవనాల ఏర్పాట్లు ఉంటాయి. .

చీఫ్ కమిషనర్ శ్రీ సంజయ్ పంత్ కూడా జోన్ ; ఆదాయ వృద్ధిని ;మౌలిక సదుపాయాల కల్పనపై సంస్థ దార్శనికతపై హర్షం వ్యక్తం చేశారు.

ఏపీ కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అత్యవసర భేటీ

అమరావతి నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఏపీ కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అత్యవసర భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. గన్నవరం ఎయిర్పోర్ట్ లో రాహుల్ను ఏపీ కాంగ్రెస్ నేతలు గిడుగు రుద్రరాజు, సుంకర పద్మశ్రీ, ఏఆ శీలం, మస్తాన్ వలీ కలిశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మణుగూరు వెళ్లేందుకు రాజస్థాన్ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్పోర్ట్కు రాహుల్ గాంధీ వచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ఐఐ వేణుగోపాల్ ఉన్నారు. తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి వెళ్లేందుకు ఎయిర్పోర్ట్ లో మరో హెలికాప్టర్లోకి మారారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "తెలంగాణలో మనం అధికారంలోకి వస్తున్నాం. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అపూర్వ ఆదరణ లభిస్తోంది. రాహుల్కు స్వాగతం పలికి ఆంధ్ర కాంగ్రెస్ నేతలు కొద్దిసేపు మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ జో?ష్ బాగుంది. ఆంధ్రప్రదేశ్లో కూడా నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉండాలని, సంస్థాగతంగా బలపడాలని నేతలకు రాహుల్ గాంధీ సూచించారు.

భక్తుల తాకిడితో కిటకిటలాడుతోన్న శబరిమల

తిరువనంతపురం నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్); కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమల భక్తుల తాకిడితో కిటకిటలాడుతోంది. కొండ మొత్తం అయ్యప్ప నామస్మరణతో మార్మోగిపోతోంది. స్వామి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. ఈ ఏడాది మండల- మకరవిళక్కు వేడుకలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. దీంతో మండల పూజల కోసం శబరిమల ఆలయాన్ని అధికారులు గురువారం సాయంత్రం తెరిచారు. ఇక రెండు నెలల పాటు సాగే దర్శనాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల నుంచి భక్తులను అయ్యప్ప దర్శనానికి అనుమతిస్తున్నారు.

లస్కర్ లో కారు తెలంగాణలో కేసీఆర్ సర్కారు

-హ్యాట్రిక్ తద్యం.. టి పద్మారావు గౌడ్

సికింద్రాబాద్ నవంబర్ 17 ఎక్స్ ప్రెస్ న్యూస్);లాలాపేట లో బీ ఆర్ ఎస్ తార్నాక డివిజన్ ఎన్నికల కార్యాలయాన్ని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ అభ్యర్థి తీగుల్ల పద్మా రావు గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తల నిరంతర శ్రమ తో తాము అద్భుత విజయాన్ని సాధించానున్నామని తెలిపారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు తమను సునాయాసంగా గెలిపిస్తాయని, మెజారిటీ పెంచుకోవా లని భావిస్తున్నామని అన్నారు. సితాఫల మండీ ప్రభుత్వ కుట్టి వెల్లోడి ఆసుఎత్రిని వంద పడకల స్థాయికి పెంచి కొత్త భవనాల నిర్మాణానికి రూ. 11.75 కోట్ల నిధులతో పనులు ప్రారంభించమని, ఇప్పటికే సికింద్రాబాద్ నియోజకవర్గంలో రవీంద్రనగర్, చింతబావి, దుడ్ బావి, ఇందిరానగర్, తార్నాక, అంబర్ నగర్ ప్రాంతాల్లో బస్తీ దవాఖానా లను నెలకొల్పామని అన్నారు. లాలాపేట, అడ్డగుట్ట ప్రాంతాల్లో రూ.41 కోట్ల ఖర్చుతో రెండు ఆసుపత్రులకు కొత్త భవనాలను నిర్మించే పనులు ప్రారంభించమని వివరించారు. లాలాపేట, అడ్డగుట్ట లో ఫంక్షన్ హాల్స్ పనులు చురుకుగా సాగుతున్నాయని, లాలాపేట లో స్విమ్మింగ్ పూల్ ను నిర్మించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు.

కాంగ్రెస్ పాలిత రాజస్థాన్లో బీజేపీ ఏకపక్ష విజయం సాధిస్తుంది

న్యూయార్క్ నవంబర్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ సదస్సులో పాల్గొనేందుకు అమెరికా వెళ్లిన కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ స్వదేశంలో 5 రాష్ట్రాల్లో ఎన్నికలపై ఓ కన్నేసి ఉంచారు. సదస్సు విరామ సమయంలో ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలకు సంబంధించి బీజేపీ అంచనాలను ఆయన పంచుకున్నారు. కాంగ్రెస్ పాలిత రాజస్థాన్లో బీజేపీ ఏకపక్ష విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు

. ఇక ఛత్తీస్గఢ్లో అన్ని పార్టీల కంటే బీజేపీ ముందు ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. మిజోరం విషయంలో స్పష్టతలేదని అన్నారు. మధ్యప్రదేశ్లో తిరిగి బీజేపీ అధికారాన్ని దక్కించుకుంటుందని పేర్కొన్నారు. కాగా.. ఒపీనియన్ పోల్స్, రాజకీయ విశ్లేషకుల అంచనాలను ఆయన తప్పుబట్టారు. రాజస్థాన్లో బీజేపీ గెలుస్తుందని, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్లలో బీజేపీ ఓడిపోతుందని పేర్కొన్న ఒపీనియన్ పోల్స్ను ఆయన కొట్టిపారేశారు. ఈ అంచనాలు క్షేత్రస్థాయికి తగ్గట్టులేవని అభిప్రాయపడ్డారు.

వికసిత భారతం సంకల్ప యాత్రకు విస్తృత ప్రజా స్పందన

న్యూఢిల్లీ, నవంబర్ 18: వికసిత భారతం సంకల్ప యాత్ర (విబిఎస్వై) ఘనంగా ప్రారంభమైంది. ఈ మేరకు తొలిరోజు కార్యక్రమంలో దేశంలోని 259కిపైగా పంచాయతీల్లో లక్ష మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జార్ఖండ్లోని ఖుంటిలో 2023 నవంబర్ 15న ఈ యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా గణనీయ గిరిజన ప్రాబల్యంగల వివిధ ప్రాంతాల నుంచి ఏకకాలంలో యాత్రకు సంబంధించిన 'ఐఇసి' వాహనాలను ఆయన జెండా ఊపి సాగనంపారు.

యాత్ర తొలిరోజున అనేక కార్యక్రమాలు, కార్యకలాపాల సమ్మేళనంతో గ్రామగ్రామాన చైతన్యం పరవళ్లు తొక్కింది. దేశ ప్రగతి, సాధికారత దిశగా సమష్టి దృక్పథం, సామూహిక సంకల్పాల కలనేత ఈ కార్యక్రమాల్లో ప్రస్ఫుటమైంది.

కంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రతిష్టాత్మక పథకాల అమలులో 100 శాతం సంతృప్త స్థాయి సాధించడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యం. దీనికి అనుగుణంగా యాత్ర తొలిరోజునే 21,000 మందికిపైగా పేదలు ప్రధానమంత్రి ఉజ్వల యోజన కోసం తమ పేర్లు నమోదు చేసుకున్నారు.

సంకల్ప యాత్రలో 80,000 మందికిపైగా ప్రజలు వికసిత భారతం ప్రతిజ్ఞ చేయగా, 1200 మంది 'మై భారత్' స్వచ్ఛంద కార్యకర్తలుగా నమోదు చేసుకున్నారు. విశిష్ట వ్యక్తుల అన్వేషణలో భాగంగా 3,448 మంది మహిళలు, 1,475 మంది విద్యార్థులు, 495 మంది స్థానిక కళాకారులు, 298 మంది క్రీడా ప్రముఖుల కృషిని గుర్తించి వారిని స్ఫూర్తి ప్రదాతలుగా పేర్కొంటూ అభినందనలు తెలియజేశారు.

అన్ని గ్రామాల్లోనూ ప్రజలు పెద్ద సంఖ్యలో 'విబిఎస్వై-ఐఇసి' వాహనాల వద్దకు తరలివచ్చి, వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. దీంతోపాటు తక్షణ సేవలను కూడా సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆరోగ్య శిబిరాల్లో 16,000 మందికిపైగా ప్రజలు వివిధ పరీక్షలు చేయించుకోగా- క్షయ వ్యాధి నిర్ధారణ కోసం 6,000 మందికిపైగా , కొడవలి రక్తకణ వ్యాధి నిర్ధారణ కోసం 4500 మందికిపైగా పరీక్ష చేయించుకున్నారు.

రైతులు తమ కమతాల్లో దిగుబడిని, ఉత్పాదకతను పెంచుకునేందుకు వీలుగా వ్యవసాయ రంగంలో దేశం సాధించిన ప్రగతిని 'విబిఎస్వై'లో ప్రదర్శించారు. ఈ మేరకు 120కిపైగా డ్రోన్లతోపాటు భూసార కార్డు సంబంధిత ప్రదర్శనలు నిర్వహించారు. మరోవైపు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో ఇష్టాగోష్ఠి కూడా ఏర్పాటు చేశారు.

ఈ యాత్రలో ప్రతిష్టాత్మక ప్రభుత్వ పథకాల 100 శాతం సంతృప్త స్థాయి దిశగా సాధించిన మైలురాళ్లను ప్రముఖంగా ప్రస్తావించారు. తదనుగుణంగా ఆయుష్మాన్ కార్డుల విషయంలో 83 పంచాయతీలు 100 శాతం సంతృప్త స్థాయిని సాధించాయి. అలాగే 89 పంచాయతీలు జల్ జీవన్ మిషన్ (జెజెఎం)లో, మరో 97 జన్-ధన్ యోజనలో, 124 పంచాయతీలు బహిరంగ విసర్జనరహిత ప్లస్ (+) స్థాయిలో 100 శాతం సంతృప్తతను సాధించాయి.

సంకల్ప యాత్రలో వ్యక్తిగత విజయగాథలకూ స్థానం ఇవ్వబడింది. దీనికింద 200 మందికిపైగా లబ్ధిదారులు ''నా విజయం-నా కథనం'' శీర్షికన తమ సఫల కథనాలను వివరించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాల ద్వారా వారి జీవితాల్లో వచ్చిన పరివర్తనాత్మక మార్పును ఈ కథనాలు ప్రతిబింబించాయి. వికసిత భారతం సంకల్ప యాత్ర పేరిట ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రభుత్వం అత్యంత భారీ కార్యక్రమం చేపట్టింది. సమ్మిళిత అభివృద్ధి దృష్ట్యా పథకాల అమలులో 100 శాతం సంతృప్తత సాధించడం దీని లక్ష్యం. తద్వారా దేశం నలుమూలలాగల ప్రజలందరికీ ఈ పథకాల ప్రయోజనాలు చేర్చాలనే నిరంతర కృషి ఫలిస్తుంది. ఈ లక్ష్యసాధన కోసం విస్తృత సమాచార వ్యాప్తితోపాటు దేశ ప్రగతిలో ప్రజలు చురుకైన భాగస్వాములుగా మారేలా వారికి సాధికారత కల్పించడంలో ఈ యాత్రను ఓ కీలక చర్యగా పరిగణించవచ్చు.

యాత్రలో భాగంగా 'ఐఇసి' వాహనాలు చేపడుతున్న క్షేత్రస్థాయి కార్యకలాపాలతోపాటు ప్రజా భాగస్వామ్య సమాచారాన్ని కేంద్ర ఎలక్ట్రానిక్స్-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ డిజిటల్ ఇండియా కార్పొరేషన్ రూపొందించిన పోర్టల్ అప్పటికప్పుడే స్వీకరిస్తూంటుంది.

సాంకేతికతతో కళకళలాడుతున్న ట్రిబుల్ ఐటీలు.. ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సు ఉచితం

అమరావతి, నవంబర్ 18:గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతిభ కలిగిన విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశంతో రాజీవ్ గాంధీ వైజ్ఞానిక విశ్వవిద్యాలయం అనుబంధంతో ఏపీలో నాలుగు ట్రిబుల్ ఐటీ కళాశాలలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందిస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంభాలకు చెందిన ప్రతిభ కలిగిన విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించా లనే లక్ష్యంతో కళాశాలల్లో అనేక సాంకేతికతతో కూడిన లేబరేటరీలు, కంప్యూటర్ లాబ్, వర్చువల్ బోర్డులు, గ్రంథాలయాలు వంటి సదుపాయాలను ఏర్పాటు చేశారు.

కార్పోరేట్ కళాశాలలను తలదన్నేలా ట్రిబుల్ ఐటి కళాశాలలు రూపాంతరం చెందాయి. ఆహ్లాదకరమైన వాతావరణంలో, విశాలమైన క్రీడామైదానం తదితర సకల సదుపాయాలతో ట్రిబుల్ ఐటి కళాశాలలు కళకళలాడుతున్నాయి. ఈ కళాశాలలో సీటు సంపాధించాలని ప్రతి విద్యార్థి ధ్యేయంగా పెట్టుకుంటారు. పదవ తరగతిలో ఉత్తమ గ్రేడ్ సంపాధించిన విద్యార్థులను జీపీఏ గ్రేడ్ ఆధారంగా ఎంపిక చేస్తారు. వారికి ట్రిబుల్ ఐటి ద్వారా ఇంటర్, బిటెక్ ఆరు సంవత్సరాల సమీకృత (ఇంటిగ్రేటెడ్) కోర్సును ఉచితంగా అందిస్తున్నారు. ఇలాంటి అరుదైన అవకాశం యేడాదికి ఒకసారి కల్పిస్తారు. 2024లో జరిగబోయే ట్రిబుల్ ఐటీ వేశాలలో సీటు సాధించాలంటే నేటి నుంచే కఠోర సాధన చేసి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించాల్సిందే. ట్రిబుల్ ఐటిలో ప్రవేశించిన విద్యార్థి భవిత పందశాతం పదిలమని చాలామంది విద్యావేత్తలు చెబుతుంటారు. మరి భవితను పదిలం చేసుకోవాలంటే సమయాన్ని వృధా చేయకుండా నేటి నుండే శ్రమించి వచ్చే యేడాది జరగబోయె పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు రాబట్టుకోవాలి.

ఏపీలో నాలుగు కళాశాలలు

రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ (ఆర్జియుకెటి) అనుబంధంతో పనిచేస్తున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)లు ఏపీలో నాలుగు ఉన్నాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి వీటిని అమలులోకి తీసుకువచ్చారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో తొలుత మూడు ఉండేవి.

ఆర్కె వేలీ/ఇడుపులపాయ (కడప), ఐఐటి నూజివీడు, ఐఐటి బాసరలో మాత్రమె కళాశాలలు ఉండేవి.

రాష్ట్ర విభజనలో భాగంగా బాసర తెలంగాణాకు వెళ్లిపోయిగా ఏపీలో రెండు కళాశాలలు మిగిలాయి. రాష్ట్ర విభజన అనంతరం ఒంగోళు, శ్రీకాకుళంలో రెండు ట్రిబుల్ ఐటి కళాశాలలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఏపీలో నాలుగు ట్రిబుల్ ఐటి కళాశాలలు ఉన్నాయి.

ఎంపికయిన విద్యార్థులకు?

ట్రిబుల్ ఐటిలో అర్హత సాధించిన విద్యార్థులు వారికి మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా వారికి కేటాయించిన క్యాంపస్లోనె చేరాల్సి ఉంది. అడ్మిషన్ ప్రక్రియ పూర్తయిన తరువాత మరొక క్యాంపస్కు బదిలీ చేయరు. ఎంపికయిన వారికి కళాశాల ఫీజుతో పాటు భోజనం, హాస్టల్ సౌఖర్యాలను ఉచితంగా కల్పిస్తారు. యూనిఫాం, బూట్లు, ల్యాప్టాప్ వంటివి ఉచితంగా అందిస్తారు. పరీక్షల ఫీజు చెల్లించన వసరం లేదు.

ఫెయిల్ అయిన విద్యార్థులు మాత్రం సప్లీమెంటరీ ఫీజు చెల్లించుకోవాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు కింద రూ 1.50 లక్షలు చెల్లించాల్సి ఉంది. త్రిబుల్ ఐటీలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు బీటెక్లో చేరడానికి ఐసెట్, ఎంసెట్ వంటి పరీక్షలు రాయనవసరంలేదు.

ఇంటర్లో వచ్చిన మార్కుల ఆధారంగా వారికి కేటాయించిన క్యాంపస్లో నేరుగా చేరవచ్చు. త్రిబుల్ ఐటిలో సెమిస్టర్

బీసీల్లారా! ఆలోచించి ఓటు వెయ్యండి..

-బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ

జగిత్యాల నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీసీల్లారా! ఆలోచించి ఓటు వెయ్యండి అని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేసారు.రేపు నీ కొడుకు బిడ్డ భవిష్యత్తును నాశనం చేసే రెడ్డి, వెలమ, కమ్మ నాయకులకు ఓటు వేయమని ప్రచారం చేసే బీసీల్లారా! ప్రస్తుతం నీకు రావాల్సిన సర్పంచ్, కార్పొరేటర్, వార్డ్ మెంబర్, ఎమ్మెల్యే మంత్రి పదవులను, ఉద్యోగాలను అనుభవిస్తున్న రెడ్డి, వెలమ కమ్మ కు ఓటు వేయమని తిరుగుచున్న నీవు గ్రహించాల్సిన నిజం, ఇప్పుడు వారు గెలిస్తే రేపు నీ బిడ్డలకు రావాల్సిన పదవులు, ఉద్యోగాలను, నువ్వు ఓటు వేసి గెలిపించండి అని తిరుగుతూ నువ్వు కూడా ఓటు వేయడానికి సిద్ధమైన నాయకుడి కుటుంబ సభ్యులు, కులపు వారు అనుభవిస్తారన్నారు.బీసీకి మాత్రమే ఓటు వేయి, లేదంటే నోటాకు ఓటు వేయి, ఎమ్మెల్యే సీట్లలో బీసీలకు సగం సీట్లు ఇవ్వకుండా మోసం చేసింది వీరే కదా, ౫ఆ, ౫ా లకు రిజర్వేషన్ ఉండటం వలన వారి వాటా వారికి వస్తున్నది, ఓసి లకు 10% రిజర్వేషన్ ఉన్నది. బీసీలు 64% ఉంటే కేవలం 23% మాత్రమే రిజర్వేషన్ ఉన్నది. మనకు దక్కవలసిన 37% వాటా రెడ్డి, వెలమ, కమ్మలు అనుభవిస్తున్నారు. కావున బీసీ లకు మాత్రమే ఓటు వేస్తే చట్టసభల ద్వారా బీసీ లకు న్యాయం జరుగుతుంది, కేసీఆర్ కు ఓటు వేస్తే కేసీఆర్ కుటుంబసభ్యులకు పదవులు, తన కులపోల్లకు పదవులు, ఉద్యోగాలు రెడ్లకు, పదవులు, ఉద్యోగాలు ప్రమోషన్ లు ఇస్తుండు, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఐతే కూడా రెడ్లు, వెలమలు, కమ్మలే బాగు పడుతారు, కావున బీసీలు పార్టీలకు అతీతంగా బీసీ లకు మాత్రమే ఓటు వేయండని కోరారు. రెడ్లను, వెలమలను, కమ్మలను చూసి భయపడతారు కాని ఓటు చాటుగా కదా వేసేది కావున బీసీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తేనే బీసీలకు భవిష్యత్తును ఉంటుంది, గెలిచే వారికే పార్టీలు సీటు ఇస్తాయి కావున బీసీలు గెలవాలి. బీసీ ముఖ్య మంత్రి అయితే మన తెలంగాణ రాష్ట్రానికి కావల్సినన్ని నిధులు కేంద్రాన్ని అడిగి తెచ్చుకోవచ్చు. అప్పుడు మన తెలంగాణ రాష్ట్రం చాలా ముందంజలో ఉంటుంది. కాబట్టి మన రాష్ట్రంలో ఇప్పుడు జరగబోయే ఎన్నికలలో బీసీ లకు ఓటు వేసి గెలిపించుకొనే గొప్ప అవకాశం మనకు ఇప్పుడు లభించింది కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. ఈ అవకాశం మన రాజకీయాలలో మార్పు అనేది జరిగితే ఎలా ఉంటుందో ?..ఇదే మనకు మంచి తరుణం. కాబట్టి బీసీల్లారా ఒక్కసారి గట్టిగా ఆలోచించి ఈ ఎన్నికలలో మన బీసీ లకు ఓటు వేసి గెలిపించా లని ముసిపట్ల లక్ష్మీనారాయణ కోరారు.

హైదరాబాద్ లో రూ.6.5కోట్ల నగదు పట్టివేత..

హైదరాబాద్, నవంబర్ 18:హైదరాబాద్ లో భారీగా నగదు పట్టుబడింది. హైదరాబాద్ లోని అప్పా జంక్షన్ వద్ద రూ.6.5కోట్ల నగదును పోలీసులు పట్టుకున్నారు. ఆరు కార్లలో డబ్బును తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడింది. అయితే ఈ నగదు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ నేతకు చెందినవిగా పోలీసులు గుర్తించారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం ఎరులై పారుతోంది. అధికారులు ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో డబ్బు, బంగారం, ఇతరత్రా భారీగా పట్టుబడుతున్నాయి. తాజాగా హైదరాబాద్ అప్పా జంక్షన్ వద్ద చేపట్టిన తనిఖీల్లో ఆరు కార్లలో సూట్ కేసుల్లో తరలిస్తున్న డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తం రూ.6.5 కోట్లుగా వుంటుందని పోలీసులు తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి తొలిసారి అసెంబ్లీకి పోటీ చేస్తున్న వ్యక్తిదిగా అనుమానిస్తున్నారు. ఎన్నికల నేపథ్యం లోనే ఈ డబ్బు తరలిస్తున్నట్లుగా సమాచారం.

రాజగోపాల్ రెడ్డి ఓ మానసిక రోగి - భరిస్తున్న కాంగ్రెస్‌కు హాట్సాప్ -చెరుకు సుధాకర్

సూర్యపేట, నవంబర్ 18: బిఆర్ఎస్ కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది అన్న రాజగోపాల్ రెడ్డి తెలంగాణ రాజకీయాల్లో కౌంట్ లెన్ అని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కోమటిరెడ్డి బ్రదర్ అనుచిత వ్యాఖ్యలపై సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కోమటిరెడ్డి బ్రదర్స్ పై తీవ్రస్థాయిలోవిరుచుకుపడ్డారు.

ఎన్నికలు దగ్గరికి వస్తా ఉంటే రాజకీయ నాయకులు విమర్శలు ? ప్రతి విమర్శలు సాధారణం కానీ నకిరేకల్ ,సూర్యాపేట తుంగతుర్తి లో రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన బాషా, ప్రవర్తించిన తీరు అత్యంత అసహ్యకరం గా ఉందన్నారు.ఉద్యమకారులను అవమానించే రీతిలో ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు.మునుగోడు ఉప ఎన్నిక తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీని అధ:పాతాలానికి తొక్కాలని చూసిన రాజగోపాల్ రెడ్డి పక్కా కమర్షియల్ లీడర్ అని ఎద్దేవా చేశారు. నకిరేకల్, సూర్యాపేట ,తుంగతుర్తిలలో రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఎదుగుదల లేని మానసిక స్థితికి నిదర్శనం అన్నారు.దళిత ఎమ్మెల్యే అయిన చిరుమర్తి లింగయ్య, మంత్రి జగదీష్ రెడ్డి పై రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరం అన్న చెరుకు ,నల్లగొండ జిల్లా ఉద్యమస్ఫూర్తి ని అవమానించేలా రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు.తెలంగాణరాష్ట్ర సమితి ఉద్యమ పునాదినుండే జగదీష్ రెడ్డి ఉన్నారన్న చెరుకు సుధాకర్ . ఉద్యమ సమయంలో రాజశేఖరరెడ్డి పాద సేవలో ఉన్న కోమటిరెడ్డి బ్రదర్స్ కు జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 కు 12 స్థానాలలో గులాబీ జెండా ఎగరేసిన సత్తా ఉన్న నాయకుడు జగదీష్ రెడ్డి అన్నారు. మాటిమాటికి బిఆర్ఎస్ అభ్యర్థులను గేటు తాకనీయమంటున్న రాజగోపాల్ రెడ్డి అసెంబ్లీ ఏమైనా ఆయన అయ్య జాగిరి కాదు అనే విషయం గుర్తించాలి అని కోరారు. ఏ ఎమ్మెల్యే శాశ్వతం కాదన్నా కోమటిరెడ్డి బ్రదర్స్ భువనగిరి పార్లమెంట్ పరిధిలో శాసనసభ టికెట్లు ఇస్తామని కోట్లు దండుకుంది నిజం కాదా? అంటూ ప్రశ్నించారు. అడ్డగోలుగా మాట్లాడేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లా దొరల జాగీరు కాదన్నారు. మునుగోడు ప్రజలు ఇచ్చిన షాక్ కు మతిభ్రమించిన రాజగోపాల్ రెడ్డి పిచ్చివాడిలా రోడ్లపై తిరుగుతుందని విమర్శించారు.

రాజగోపాల్ రెడ్డి లాంటి పనికిరాని వాడితో చర్చలు చర్చలు జరిపే స్థాయి మాది కాదన్నారు.రమేష్ రెడ్డికి వయసు అయిపోలేదన్న రాజగోపాల్ రెడ్డి ఆయనకు ఏమైవయసుఅయిపోయిందని బిజెపి ను వీడిండు అని ప్రశ్నించారు.జగదీష్ రెడ్డి గురించి మాట్లాడేందుకు మీరు ఎవర్రా? అంటూ ఆగ్రహించారు. రాజగోపాల్ రెడ్డి వంటి మానసిక రోగిని భరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి అయిన చిరుమర్తి లింగయ్య, మంత్రి జగదీష్ రెడ్డి పై రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరం అన్న చెరుకు ,నల్లగొండ జిల్లా ఉద్యమస్ఫూర్తి ని అవమానించేలా రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు.తెలంగాణరాష్ట్ర సమితి ఉద్యమ పునాదినుండే జగదీష్ రెడ్డి ఉన్నారన్న చెరుకు సుధాకర్ . ఉద్యమ సమయంలో రాజశేఖరరెడ్డి పాద సేవలో ఉన్న కోమటిరెడ్డి బ్రదర్స్ కు జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 కు 12 స్థానాలలో గులాబీ జెండా ఎగరేసిన సత్తా ఉన్న నాయకుడు జగదీష్ రెడ్డి అన్నారు. మాటిమాటికి బిఆర్ఎస్ అభ్యర్థులను గేటు తాకనీయమంటున్న రాజగోపాల్ రెడ్డి అసెంబ్లీ ఏమైనా ఆయన అయ్య జాగిరి కాదు అనే విషయం గుర్తించాలి అని కోరారు. ఏ ఎమ్మెల్యే శాశ్వతం కాదన్నా కోమటిరెడ్డి బ్రదర్స్ భువనగిరి పార్లమెంట్ పరిధిలో శాసనసభ టికెట్లు ఇస్తామని కోట్లు దండుకుంది నిజం కాదా? అంటూ ప్రశ్నించారు. అడ్డగోలుగా మాట్లాడేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లా దొరల జాగీరు కాదన్నారు. మునుగోడు ప్రజలు ఇచ్చిన ఎవరికైనా ఉందా? అంటూ సవాల్ విసిరారు.జీవితమంతా బ్రోకర్ పనులు చేసిన కోమటిరెడ్డి బ్రదర్స్ జోకర్ పనులను తక్షణమే బంద్ చేయాలి అని కోరారు.ప్రత్యామ్నాయం చూపించాలనుకునే కాంగ్రెస్ నాయకులు ముందు వారి ఎజెండా ఎందో చెప్పాలి అని డిమాండ్ చేశారు.ఓబీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్న చెరుకు సుధాకర్ ఉదయపూర్ డిక్లరేషన్ ను ఏ తుంగలో తొక్కారో కాంగ్రెస్ నేతలు చెప్పాలి అని తీవ్ర స్థాయి విరుచుకు పడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బతికి బట్ట కట్టాలంటే రాజగోపాల్ రెడ్డి లాంటి నాయకులను పార్టీ నుండి పంపేయాలి అని కోరారు. తాము పోటీ చేసిన చోట గెలవలేని కోమటిరెడ్డి బ్రదర్స్ ఇంకోకరిని ఎలా గెలిపిస్తారు? అని ఎద్దేవా చేశారు.వీరేశంను వీరుడు అన్న రాజగోపాల్ రెడ్డి అదే వీరేశం హంతకుడు అన్నది నిజం కాదా? అంటూ ప్రశ్నించారు. హంతకుడిని వీరుడన్న రాజగోపాల్ రెడ్డి కోదాడరాంలు సిగ్గుపడాలి అని మండిపడ్డారు. పిచ్చి రాజగోపాల్ రెడ్డి గురించి ఆయన స్వగ్రామం బ్రాహ్మణవెల్లెంల లో గ్రామస్తులకే బాగా తెలుసు అన్నారు. బస్సుపై రాళ్లు వేసి అద్దాలు ధ్వంసం అయితే సంతోషపడే మానసిక రోగి రాజగోపాల్ రెడ్డి అని విషయం వారి స్వగ్రామంలో ఎవరిని అడిగినా చెప్తారని ఎద్దేవా చేశారు.కోమటి రెడ్డి బ్రదర్స్ ఇప్పటికైనా జాగిర్దార్ రాజకీయాలను బంద్ చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూరబాల సైదులు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

అమరావతి, నవంబర్ 18:రాష్ట్రంలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడంతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే రైతులు పండించిన చిరుధాన్యాలు (రాగులు, జొన్నలు) ఉత్పత్తులను మద్దతు ధరకు సేకరించి, తిరిగి వాటిని పీడీఎస్‌లోకి తీసుకొచ్చి లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తోంది. తాజాగా కొర్రలను సైతం కొనుగోలు చేసి పీడీఎస్‌లో పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేసింది.

ఈ సీజన్‌లో పౌరసరఫరాల సంస్థ ద్వారా 750 కొనుగోలు కేంద్రాల్లో సుమారు 60వేల టన్నులకు పైగా చిరుధాన్యాల సేకరణకు సమాయత్తం అవుతోంది. రాష్ట్రంలోని రైతులను చిరుధాన్యాల సాగువైపు నడిపించేలా సీఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో పండించే చిరుధాన్యాలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తోంది. గత రబీ సీజన్‌లో పౌరసరఫరాల సంస్థ రాగులు, జొన్నల సేకరణకు శ్రీకారం చుట్టింది.

ఈ క్రమంలోనే కొర్రలకు కూడా మద్దతు ధర ఇవ్వాలంటూ సీఎం వైఎస్ జగన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం చిరుధాన్యాల్లో రాగులు, జొన్నలు, మొక్కజొన్న, సజ్జలకు మాత్రమే మద్దతు ధర ప్రకటిస్తోంది. కానీ, సీఎం జగన్ విజ్ఞప్తితో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఖరీఫ్ సన్నద్ధతపై జాతీయ స్థాయి పౌరసరఫరాల శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో రాగులకు ఇచ్చే మద్దతు ధర క్వింటా రూ.3,846కే కొర్రలు కూడా కొనుగోలు చేసుకునేందుకు అనుమతిచ్చింది.

ఇక జొన్నలను క్వింటా మద్దతు ధర రూ.3,225గా నిర్ణయించింది. ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రాగులు, జొన్నల పంపిణీ ప్రారంభించింది. తాజాగా కొర్రలు కూడా అందించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఏపీలో పీడీఎస్ వినియోగానికి ఏడాదికి రూ.1.80 లక్షల టన్నుల చిరుధాన్యాలను సేకరించాల్సి ఉంది. వీటిలో రాగులు అత్యధికంగా ఏడాదికి 89,760 టన్నుల అవసరం కాగా, మిగిలినవి జొన్నలు, కొర్రలు పంపిణీ చేస్తారు.

ఏపీలో రాగులు, జొన్నలు, కొర్రలు పంటల విస్తీర్ణం తక్కువగా ఉండటంతో ఖరీఫ్‌లో రైతుల నుంచి సుమారు 60వేల టన్నుల వరకు సేకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిగిలిన 1.20లక్షల టన్నులను ఎఫ్‌సీఐ నుంచి సేకరించనున్నారు. సెప్టెంబర్ చివరి వారం నుంచి కొర్రలు, అక్టోబర్ చివరి వారం నుంచి రాగులు, జొన్నలు సేకరించనున్నారు. చిరుధాన్యాల పంపిణీని తొలి దశలో రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పౌర సరఫరాల శాఖ ప్రారంభించింది.

కార్డుదారుల ఇష్టపకారం ఉచితంగానే బియ్యం బదులు రెండు కిలోల రాగులు, జొన్నలు అందిస్తోంది. రాష్ట్రంలో తక్కువ విస్తీర్ణంలోనే ఈ పంటలు సాగవుతున్నాయి. ఫలితంగా తక్కువ ఉత్పత్తులు వస్తున్నాయి. అందుకే వెనుకబడిన జిల్లాలను ప్రాధాన్యంగా ఎంపిక చేసుకున్నారు. ధాన్యం సేకరణ మాదిరిగానే చిరుధాన్యాలను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుంది. వ్యవసాయ క్షేత్రం నుంచి గోడౌన్లకు తరలించే వరకు స్వయంగా ప్రక్రియను చేపడుతోంది. రైతే స్వయంగా తరలిస్తే మద్దతు ధరతోపాటు– గోనె సంచులు, హమాలీ, రవాణా ఖర్చులు సైతం చెల్లిస్తోంది.

చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 18: ఎల్బీనగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. బి.ఏన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ శ్రీ కన్వెన్షన్ లో వైదేహినగర్ నార్త్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, వైదేహినగర్, విజయపురి కాలనీ సంక్షేమ సంఘం, విజయపురి ఫేస్-2 కాలనీ సంక్షేమ సంఘాల ఆత్మీయ సమావేశం చైతన్యనగర్ కాలనీలో రోడ్డు షో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాల్లో తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు మళ్ళీ తనను గెలుపిస్తాయన్నారు. అలాగే రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఏన్.రెడ్డి.నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న, గడ్డి అన్నారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనిల్ చౌదరి, సామ బుచ్చిరెడ్డి, ముద్ద గౌనిసుమన్ గౌడ్, పొగుల రాంబాబు, జగన్ మోహన్, రాఘవేంద్రరావు, అరుణ్, నాయకులు, పలు కాలనీల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గుండెకింది తడిని స్పృశించేదే అసలైన కవిత్వం.. పి.విజయబాబు

అమరావతి, నవంబర్ 18: గుండెకింది తడిని స్పృశించేదే అసలైన కవిత్వమని, వేగం పెరిగిన నేటి కాలంలో సమాజాన్ని చదివే తీరిక ఎవరికీ ఉండటం లేదని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు అన్నారు. స్థానిక రాగూర్ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యంలో కొమ్మవరపు విల్సన్ రావు రచించిన 'నాగలి కూడా ఆయుధమే..' కవితా సంపుటి ఆవిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా విజయబాబు హాజరయ్యారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషీ పుస్తకాలు చదవడం నేర్చుకోవాలన్నారు. అందుకు గ్రంథాలయాల్ని ఉపయోగించుకోవాలన్నారు.

కనీసం రోజుకు ఒక పేజీ అయినా చదవాలన్నారు. గుండెకింది తడిని స్పృశించే కవిత్వం నేటితరం కవుల నుండి ఆశిస్తున్నానన్నారు. అలాంటి కవిత్వమే సమాజంలో మార్పు తీసుకొస్తుందన్నారు. మహాకవి శ్రీశ్రీ కవిత్వాన్ని మనం ఇప్పటికీ చెప్పుకున్నట్టే ఐదు దశాబ్దాల తర్వాత కూడా మన కవిత్వం గురించి రేపటి తరం చెప్పుకోవాలంటే శ్రీశ్రీ స్థాయిలో కవిత్వం రాయాలని నేటితరం కవులకు సూచించారు. సభకు అధ్యక్షత వహించిన విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ మాట్లాడుతూ.. కవిత్వం కోసం కుటుంబాన్ని, సమాజాన్ని, వృత్తినీ వదిలేసిన కవులు ఎందరో వున్నారన్నారు. విల్సన్ రావు కవిత్వంలో దళిత విప్లవ అస్థిత్వ వాదాల ఆనవాళ్ళు కనిపిస్తున్నాయన్నారు. సుప్రసిద్ధ సాహితీవేత్తలు సాగర్ శ్రీరామకవచం, బంగార్రాజు కంఠ, సీనియర్ జర్నలిస్టు ఘంటా విజయ్ కుమార్ సభలో మాట్లాడారు. పుస్తకాన్ని అనిల్ డ్యాని సమీక్షించారు. కొమ్మవరపు విల్సన్ రావు తన స్పందనని తెలియజేశారు. కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జమలాపూర్ణమ్మ, గ్రేడ్ వన్ గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లెతీగ కలిమిశ్రీ తొలుత అతిథుల్ని వేదికపైకి ఆహ్వానించగా కార్యక్రమాన్ని చొప్పా రాఘవేంద్రశేఖర్ నిర్వహించారు.

ఒక్కటి కాదు పదకొండు ఛాన్సులిచ్చాం.. అయినా ఏం చేశారు..? మంత్రి సత్యవతి ఫైర్

మహబూబాబాద్, నవంబర్ 18:కాంగ్రెస్‌కు ఒక్కటి కాదు.. 11 ఛాన్సులిచ్చినా ఏం చేశారని మంత్రి సత్యవతి రాథోడ్ ప్రశ్నించారు. మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి భానోత్ శంకర్ నాయక్‌కు మద్దతుగా మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు తెలంగాణలోనే అమలవుతున్నాయని చెప్పారు. ఆసరా పెన్షన్లు, రైతుబంధు వంటి పథకాలు రాష్ట్రంలో తప్పా మరెక్కడా అమలుకావడం లేదన్నారు. 2014 సంవత్సరానికి ముందున్న.. ప్రస్తుతం ఉన్న మానుకోటకు ఒక్కసారి బేరీజు వేసుకోవాలని సూచించారు.

సీఎం కేసీఆర్ పాలనలో మానుకోటను జిల్లాను చేసుకున్నామని, అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎప్పుడైనా రైతుబంధు, కల్యాణలక్ష్మి వంటి పథకాల గురించి పథకాలు అమలు చేయాలనే ఆలోచన వారికి వచ్చిందా.. ? అంటూ ప్రశ్నించారు.

కాంగ్రెస్ పాలనలో సర్కార్ ఆసుపత్రికి వెళ్లక పోయే వాళ్లమని.. కానీ ఇప్పుడు సర్కార్ ఆసుపత్రిలో ప్రసవం కావాలని పోతున్నారన్నారు. మానుకోటలో 100 పడకల ఆసుపత్రిని 365 పడకల ఆసుపత్రి చేసుకున్నామన్నారు. మహబూబాబాద్‌కు సీఎం కేసీఆర్ రూ.50కోట్ల ప్రత్యేక నిధులను కేటాయించారన్నారు.

ఈ అభివృద్ధి పనులు పూర్తయితే మానుకోట రూపురేఖలు మారిపోతాయన్నారు.

బీజేపీ పదేళ్ల పాలనలో సిలిండర్ రేటును మూడింతలు పెంచిందని, మళ్లీ కట్టెల పొయ్యిపైనే ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. పేదలు గ్యాస్ మీద వంట చేసినా కన్నీళ్లు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పేదలకు రూ.400కే గ్యాస్ సిలిండర్ అందజేయనున్నట్లు తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్రంలో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఢిల్లీ పెద్దలు రావాల్సిందేనని.. మానుకోట అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ 24 గంటలు అందుబాటులో ఉండే శంకర్ నాయక్‌ను మరోసారి గెలిపించాలని కోరారు.

బీజేపీ అభ్యర్థి వెంకటేశ్వరరావును గెలిపించండి.. కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్

నల్గొండ, నవంబర్ 18: బీజేపీ అభ్యర్థి వెంకటేశ్వరరావును గెలిపించాలని కేంద్ర ఐటీ శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కోరారు. శనివారం తెలంగాణ విగ్రహం చౌరస్తాలో రోడ్ షోలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ? రాష్ట్రాన్ని 65సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ, 9 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వాలు పరిపాలనలో ఎన్నో వ్యాగ్దానాలు చేసి అమలు చేయక ప్రజలను మోసం చేశారన్నారు. జరగబోయే ఎన్నికల్లో అభివృద్ధి నిరోధకులు కావాలో ! అభివృద్ధి చేసేవారు కావాలో ! ప్రజలు ఆలోలించాలని కోరారు. రెండు పార్టీల పాలనలో ప్రజల జీవన విధానాల్లో అభివృద్ధిలో మార్పులు రాలేదన్నారు. ఎంతోమందికి ఈ నియోజకవర్గం నుంచి అవకాశం ఇచ్చారు.. కానీ ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.

ఈ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బీజేపీ పార్టీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు గెలిపించాలని, ఆయన గెలిచిన వెంటనే ప్రధాని నరేంద్ర మోడీతో సంప్రదించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అన్ని స్కామ్ముల్లో ఇరుక్కుపోయిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రోడ్ షోకు భారీగా తరలివచ్చిన కార్యకర్తల మధ్య మహిళా కోలాటాలతో కేంద్ర మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గత తొమ్మిదేళ్ల పాలనలో రేషన్ కార్డు కూడా ఇవ్వని, ఉద్యోగ నోటిఫికేషన్ వేయని, వేసిన నోటిఫికేషన్ లీకేజీలతో రద్దు చేసిన, డబుల్ బెడ్రూములు అందించడం మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.

రాబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు, జిల్లా నాయకులు కపిల్ రెడ్డి, మన్మధ రెడ్డి, మండల అధ్యక్షులు పోకలరాములు, మండల ఇంచార్జ్ పోకల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధు, చేన్ను రమణారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అరే ప్రభాకర్, నాయకులు తూముల సాయి, పిడమర్తి నాగయ్య, గూడపూరి శ్రీనివాస్, రంగినేని విజయ్ కుమార్, రాపర్తి వెంకన్న, రంగినేని మోహన్ రావు, ఒగ్గు రాములు, చిన్నపంగి నాగరాజు, ఒగ్గు వినోద్, సురుగు ప్రవీణ్, గుండపనేని నాగేశ్వరావు, ఒగ్గ శ్రీనివాస్, మచ్చ, కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రలో ఎరువుల సమతుల్య వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నవరత్న కంపెనీ ఆర్‌సిఎఫ్ లిమిటెడ్

న్యూఢిల్లీ, నవంబర్ 18:ప్రముఖ నవరత్న హోదా పొందిన కంపెనీ రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఇతర ఎరువుల తయారీ కంపెనీలతో కలిసి 'విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర' ప్రచారంలో పాల్గొంటోంది. భారత ప్రభుత్వ ప్రధాన పథకాల ప్రయోజనాలను లక్ష్య లబ్ధిదారులకు చేరవేయడమే దేశవ్యాప్త ప్రచారం లక్ష్యం. వ్యవసాయ రంగంలో, నానో యూరియా, నానో డిఎపి మరియు ఇతర సూక్ష్మపోషక ఎరువులను అధునాతన డ్రోన్ టెక్నాలజీ ద్వారా పిచికారీ చేయడంతో పాటు రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని నివారించడం ద్వారా నేల యొక్క సరైన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎరువుల సమతుల్య వినియోగం గురించి ముఖ్యమైన సమాచారం ఇవ్వబడుతుంది. రైతు సమావేశం, భూసార పరీక్షలు, వ్యవసాయ ప్రదర్శనలు మరియు జాత

బూతులు మాట్లాడే పార్టీలకు బూత్‌లలోనే సమాధానం చెప్పండి.. ఓటర్లకు హరీష్ పిలుపు

నిజామాబాద్, నవంబర్ 18: బోధన్ ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, ఓడ దాటాక బోడి మల్లన్న అన్నట్లుంది కాంగ్రెస్ పరిస్థితి అని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టో నమ్మితే మోసపోతామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ అర్బన్, బోధన్ నియోజకవర్గంలో రోడ్ షో లో పాల్గొని ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కేసీఆర్ గెలిస్తే అందరం బాగు పడతాం.. లేదంటే అందరం బాధ పడతాం.. అని పేర్కొన్నారు.. బీజేపీ వాళ్లు పేదల కోసం ఒక్క మంచి పని అయినా చేశారా? అని మంత్రి ప్రశ్నించారు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే రూ. 400 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చారు. రైతు బీమా లాగా కోటి కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అందించబోతున్నామని తెలిపారు.

ఇప్పటి వరకు అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ నాడు నీళ్ళ కోసం ఎంతో గోస. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉందా. నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన అంటే నేడు పోదాం పద సర్కారు దవాఖాన అంటున్నారు.మోకాలు చిప్ప ఆపరేషన్లు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేస్తున్నాం.. కరోనా వస్తె కడుపులో పెట్టుకొని కాపాడుకున్నాం. గల్లీ గల్లీ తిరిగి మీ ఎమ్మెల్యే మీకు అండగా ఉన్నడు. కష్టం వచ్చినప్పుడు ఎవరు వచ్చారు, బాధలో ఎవరు ఉన్నారు, పండుగలో ఎవరు ఉన్నారు.

రేషన్ షాపుల ద్వారా పాత బియ్యం, సన్నబియ్యం ఇవ్వబోతున్నాము. మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం అమలు చేయబోతున్నాం అంటూ వివరించారు.

బీజెపి వాళ్ళు 400 సిలిండర్ 1200 మాత్రం చేశారు. మన ప్రభుత్వం రాగానే మళ్లీ 400 లకే సిలిండర్ ఇవ్వబోతున్నాం. కేసీఆర్ రాకముందు నిజామాబాద్, బోధన్ ఎలా ఉంది..ఇప్పుడెలా అభివృద్ధి చెందిదో చూడండి..రఘునాథ్ చెరువు అద్భుతంగా అభివృద్ధి చేశారు అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల . కేసీఆర్ గెలిస్తే అందరం బాగు పడతాం. లేదంటే అందరం బాధ పడతాం. కాంగ్రెస్ కాకమ్మ కథలు నమ్మొద్దు. మోసపోతాం. భూతు మాటల నాయకులకు, భూత్ లలోనే సమాధానం చెప్పాలి.

ఎవరు అవునన్నా కాదన్నా కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం. ఖాయం అంటూ ముగించారు..

ప్రయాణికుల భద్రతకు పెద్దపేట.. ఫైర్ సేఫ్టీ పై ప్రజలకు అవగాహన

అమరావతి, నవంబర్ 18:దక్షిణ మధ్య రైల్వే లో ప్రయాణిస్తున్న ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఏ పాటిల్ తెలిపారు. విజయవాడ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వేలో ఫైర్ సేఫ్టీ పై నిరంతరం ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అగ్ని ప్రమాదాల నివారణ, ప్రయాణికులలో అవగాహన పెంపొందించేందుకు దీపావళి సందర్భంగా డివిజన్లోని అన్ని రైల్వే స్టేషన్లో స్పెషల్ ఫైర్ సేఫ్టీ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు.

ప్రయాణికుల రద్దీని పర్యవేక్షించడానికి అన్ని ప్రధాన స్టేషన్ల లో ఆర్పీఎఫ్ బృందాలు, టికెట్ చెకింగ్ స్క్వాడ్ తో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఇన్స్పెక్టర్లు ప్రత్యేకంగా నియమించామన్నారు. ప్రయాణికులు మండే, పేలుడు పదార్థాల రవాణాన్ని పరివేక్షించేందుకు డివిజనల్ వారీగా అధికారులు నియమించి నిరంతరం పర్యవేక్షించామన్నారు.

దీపావళి పండుగ సీజన్ లో లగేజీ నిర్వహణ, ప్రయాణికుల భద్రతకు సంబంధించి ఇతర ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక డాగ్ స్క్వాడ్లను నియమించి, అన్ని ప్రధాన విభాగాల్లో సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. పార్సిల్ కార్యాలయాల వద్ద పార్సిల్ సామాన్లు నిర్వహణకు సంబంధించి ఎస్ఎల్ఆర్ లు పార్సిల్ వ్యాన్లు లో ఏమైనా పేలుడు, మండే పదార్థాలు లోడ్ చేస్తున్నారా ,లేదా అనేది క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు.

దీపావళి పండుగ సీజన్లో 26 పేంటీ కార్ లతనిఖీలు, 193 ఎస్ఎల్ఆర్ తనిఖీలు జరిగాయన్న ఆయన అన్ని అగ్ని మాపక భద్రత అంశాలను క్షుణ్ణంగా పర్యవేక్షించినట్లు చెప్పారు. ప్రయాణికులు ఎటువంటి మండే, పేలే పదార్థాలయ్యిన గ్యాస్ సిలిండర్లు, పెట్రోలు, డీజిల్, కిరోసిన్ స్టవ్వులు, అగ్గిపెట్టెలు, సిగరెట్లు, లైటర్లు, బాణాసంచాతో పాటు పేలుడు పదార్థాలను తీసుకువెళ్ల వద్దని సూచించారు.

రైల్వే ప్రయాణంలో మం,డే

IITF 2023లో కోల్ ఇండియా లిమిటెడ్ పెవిలియన్‌ను సందర్శించిన బొగ్గు శాఖ కార్యదర్శి అమృత్ లాల్ మీనా

న్యూఢిల్లీ, నవంబర్ 18:బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అమృత్ లాల్ మీనా, న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరుగుతున్న రెండు వారాల పాటు జరుగుతున్న ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ 2023లో కోల్ ఇండియా లిమిటెడ్ యొక్క ఎగ్జిబిషన్ అరేనాను సందర్శించారు. ఆయన వెంట శ్రీమతి. విస్మితా తేజ్, మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి మరియు ఇతర అధికారులు. శ్రీ మీనా కోల్ ఇండియా ప్రయత్నాలను ప్రశంసించారు మరియు భారతదేశం యొక్క బొగ్గు రంగం సాధించిన పురోగతి గురించి పౌరులలో అవగాహన పెంచడానికి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వృద్ధి పథంలో కొనసాగాలని CIL కి పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం యొక్క అన్ని విధానాలను అనుసరించి, సమాజ సంక్షేమం మరియు పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, దేశ ప్రయోజనాలను కాపాడేందుకు వివిధ చర్యలు తీసుకోబడుతున్నాయి.అలాగే, CMPD యొక్క సామర్థ్యాలు మరియు వైవిధ్యీకరణ ప్రయత్నాలు మరియు వివిధ అంతర్జాతీయ సహకారాలు మరియు అసైన్‌మెంట్ల ద్వారా గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌లలో నిపుణుల కన్సల్టెన్సీ సేవలను తీసుకోవాలనే దాని నిబద్ధత ప్రదర్శనలో ఉన్నాయి.దేశం యొక్క ఇంధన భద్రత మరియు పర్యావరణ సుస్థిరత మరియు సమీప కమ్యూనిటీల సంక్షేమం పట్ల అంకితభావాన్ని నిర్ధారించడంలో దాని నిబద్ధతను నొక్కిచెబుతూ, గత దశాబ్దంలో కోల్ ఇండియా సాధించిన విజయాలను పెవిలియన్ ప్రదర్శించింది. ఒక భారతీయ PSU పారదర్శకంగా ఎలా పనిచేస్తుందో, భద్రత, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ మరియు అభివృద్ధి చెందుతున్న దేశానికి ఇంధనాన్ని సరఫరా చేయడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడాన్ని వివరించే వివిధ కార్యక్రమాలు ప్రదర్శనలో ఉన్నాయి.'కోల్‌డాష్‌బోర్డ్' వంటి లైవ్ పోర్టల్‌లు బొగ్గు ఉత్పత్తి మరియు ఆఫ్‌టేక్ యొక్క నిజ-సమయ స్థితిని, అనుబంధ వారీగా, అలాగే కొత్తగా చేర్చబడిన వాణిజ్య మైనర్ల ద్వారా చూపుతాయి. మరో పోర్టల్, 'ఉత్తమ్', CIL యొక్క వివిధ ప్రాంతాల్లో ఉత్పత్తి చేయబడిన బొగ్గు నాణ్యతను హైలైట్ చేస్తుంది. కోల్ మైన్ సర్వైలెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (CMSMS) యొక్క పౌర-కేంద్రీకృత చొరవ కూడా ప్రదర్శనలో ఉంది, ఏ పౌరుడైనా 'ఖనన్ ప్రహరీ' యాప్ ద్వారా తమ ఫోన్ ద్వారా బొగ్గు గని దగ్గర చట్టవిరుద్ధమైన లేదా అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి అనుమతిస్తుంది. అధికారులు అవగాహన మరియు అవసరమైన చర్యలు తీసుకోవడానికి నివేదికలు CMSMS పోర్టల్‌కు అప్‌లోడ్ చేయబడతాయి.

ఎటువంటి రికార్డులు అయినా ఇస్తానని, తప్పు చేసి ఉంటే నన్ను ఉరివేయండి

- డిప్యూటీ సీఎం శివకుమార్ సవాల్

బెంగళూరు, నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్) మాజీ సీఎం కుమారస్వామికి ఎటువంటి రికార్డులు అయినా ఇస్తానని, తప్పు చేసి ఉంటే నన్ను ఉరివేయాలని, అందుకు వెనుకాడేది లేదని డీసీఎం శివకుమార్ సవాల్ విసిరారు. శుక్రవారం బెంగళూరులో డీసీఎం మీడియాతో మాట్లాడుతూ.. కుమారస్వామి ఎటువంటి రికార్డులు అడిగినా ఇచ్చేందుకు సిద్ధమన్నారు. లులు మాల్‌కు చెందిన భూమితో పాటు కరెంటు బిల్లులపై కుమారస్వామి ఆరోపణలన్నింటికీ సమాధానం చెబుతానన్నారు. లులు మాల్ స్థలం కేంద్ర ప్రభుత్వ సంస్థకు చెందినదన్నారు. వారు టెండర్ వేయగా నా మిత్రులు కొందరు దక్కించుకోగా వారి నుంచి నేను కొనుగోలు చేశానన్నారు. కుమారస్వామికు ఇంకా తెలియదని ఆయన తండ్రి దేవేగౌడ పదేళ్ళ కిందటనే సదరు భూమికి సంబంధించి తనిఖీ జరిపించారన్నారు. అన్నింటికీ నేను సిత్తమని కానీ బ్లాక్‌మెయిల్‌కు భయపడేది లేదన్నారు. వారికి ఎటువంటి రికార్డులు కావాలన్నా ఇస్తానన్నారు. లులు మాల్ కట్టింది నేను కాదని శోభా డెవలపర్స్ అన్నారు. వారు ఏఏ బిల్లులు చెల్లించారో చూపుతారని వారికి నేను చెబుతానన్నారు.

బీజేపీ బయటకి మాట్లాడేది ఒకటి. తెర వెనుక జరిగేది ఒకటి

-సీఎం కేసీఆర్ నాటిన ఒక మొక్క బీజేపీ పార్టీని నాశనం చేసింది
-బండి సంజయ్‌ని రాష్ట్ర అధ్యక్షుడిగా మార్చడంతోనే బీజేపీ గ్రాఫ్ పడిపోయింది
-కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని బీజేపీ మాట ఇచ్చిమోసం చేసింది
-ఈటలపై కేసీఆర్ పెట్టిన కేసులు ఏమయ్యాయి?..
-మోదీకి మెజారిటీ ఉన్నా కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదు
-తెలంగాణ కోసం నా జీవితాన్ని త్యాగం చేశాను: విజయశాంతి

హైదరాబాద్ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : సీఎం కేసీఆర్ నాటిన ఒక మొక్క బీజేపీ పార్టీని నాశనం చేసిందని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు విజయశాంతిసంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎమ్మెల్యే, మాజీమంత్రి ఈటల రాజేందర్‌ని ఉద్దేశించి రాములమ్మ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈటలపై కేసీఆర్ పెట్టిన కేసులు ఏమయ్యాయి?.. బీజేపీ దానికదే నాశనం అయిందని విజయశాంతి అన్నారు. శనివారం నాడు ఆమె గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. "బండి సంజయ్‌ని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మార్చడంతోనే బీజేపీ గ్రాఫ్ పడిపోయింది. బండి సంజయ్‌ని సడెన్‌గా తీసేశారు. బండి సంజయ్‌ని తీసేయవద్దని చెప్పాను.సంజయ్‌ని తీసివేయడం లేదని మాకు చెప్పి సడన్‌గా అధ్యక్ష పదవీ నుంచి తప్పించారు. బీజేపీ తప్పు చేసింది కాబట్టే కాంగ్రెస్ పార్టీలో చేరాను. తెలంగాణ కోసం నా జీవితాన్ని త్యాగం చేశాను.ఉద్యమకారులకు బీజేపీ మాట ఇచ్చింది. కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని బీజేపీ నమ్మకాన్ని ఇచ్చింది కాబట్టే ఆ పార్టీలోకి వెళ్లాను. బీజేపీలోకి వెళ్లి నెలలు, సంవత్సరాలు గడిచినా కేసీఆర్‌పై చర్యలు తీసుకోలేదు. కేసీఆర్‌పై చర్యలు ఎందుకు తీసుకోలేదని మోదీనే అడుగుతున్నా. ఆధారాలు ఉన్నా కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. మోదీ, షా, నడ్డా తెలంగాణకి వచ్చినప్పుడల్లా కేసీఆర్‌పై ఆరోపణలు చేశారు. కానీ చర్యలు తీసుకోలేదు.మోదీకి మెజారిటీ ఉన్నా కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదు" అని విజయశాంతి ప్రశ్నించారు.

బీఆర్ఎస్, బీజేపీ నాపై మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారు

"బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే. బీజేపీ కార్యకర్తలు పిచ్చోళ్లు. బీజేపీ బయటకి మాట్లాడేది ఒకటి. తెర వెనుక జరిగేది ఒకటి. కేసీఆర్ అవినీతిపై కాంగ్రెస్ పోరాడుతోంది. కాళేశ్వరంపై బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కొందరు మీడియా వ్యక్తులు నాపై ఘాటైన హెడ్‌లైన్స్ పెట్టారు. నన్ను తిట్టే హక్కు మీకు ఎక్కడిది. కేసీఆర్ ఇచ్చే డబ్బులకి లొంగిపోయే వ్యక్తిని కాదు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి నాపై మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకి మంచి బుద్ధి రావాలని కోరుకుంటున్నాను.నన్ను విమర్శించే వాళ్లు నోరు అదుపులో పెట్టుకోవాలి. కేసీఆర్ నన్ను సస్పెండ్ చేశారు. నేనే రాజీనామా చేశానని ప్రచారం చేశారు. కేసీఆర్‌ని గద్దె దింపడం కోసం ఎంత దూరమైనా వెళ్తా. ఆనాటి కాంగ్రెస్ నాయకుల్లో కొంతమందిని కేసీఆర్ కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉంది. మా పార్టీ వాళ్లని కలుసుకోవడం ఆనందంగా ఉంది" అని విజయశాంతి అన్నారు.

మెదక్ జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకొని మెతుకు సీమ సత్తా చాటాలి

- జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బీపీ ఐఏఎస్
100 శాతం ఓటింగే లక్ష్యం జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాజర్షి షా.

మెదక్, నవంబర్ 18:(నేటినిజం ప్రతినిధి):సాధారణ ఎన్నికలు -2023, నర్సాపూర్ నియోజకవర్గంలో (వైపర్) నర్సాపూర్‌లో శనివారం ఎర్పాటు చేసిన స్వీప్ కార్యక్రమంలో భాగంగా "నేను కచ్చితంగా ఓటు వేస్తాను మీరు కూడా ఓటు వేయండి" అనే కార్యక్రమంలో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి/ కలెక్టర్ రాజర్షి షాతో పాటు, జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బీపీ, ఐఏఎస్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బీపీ ఐఏఎస్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పండుగ వాతావరణం లో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. నిష్పక్షపాతనీగా, స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకొని మెదక్ జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకొని " మెతుకు సీమ సత్తా " చాటాలని అన్నారు .

ఎన్నికల రిటర్నింగ్ అధికారి / కలెక్టర్ రాజర్షి షా, మాట్లాడుతూ నవంబర్ 30 నాడు, ఎన్నికల నోటిఫికేషన్ వెలువైనప్పటి నుండి స్వీప్ కార్యక్రమములో భాగంగా , జిల్లాలో అన్ని గ్రామలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ ఎల్ సి కమిటీలు, కళాజాత తో అటపాట , రంగోళి పోటీలు , వ్యాసరచన పోటీలు , వంటి అనేక ఓటర్ అవగాహన కార్యక్రమలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

మెదక్ జిల్లాలో 579 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల కమిషన్ గుర్తించిన 13 రకాల గుర్తింపు కార్డులను తమ వెంట తీసుకుని వెళ్లి పోలింగ్ సిబ్బందికి సహకరించాలని కోరారు. 18 సంవత్సరాల నిండి , కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని సత్తా చాటాల అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని దాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, 40 శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు భారత ఎన్నికల సంఘం, ఇంటి వద్ద నుండే హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిందని, నడవగలిగినవారు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును ఉపయోగించు కొవాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పోలింగ్ రోజు ఏక్కడికి వెళ్లకుండా, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓట్లు వేస్తామని యువఓటర్లతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆచిూ ,అధికారి బ్రహ్మాజీ, అఖఆూ హేమ భార్గవి , డి ఎస్ పి యాదవరెడ్డి , ంఆ మైన్స్ంజియాలజి జయరాజ్, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి మెదక్ జిల్లా గారిచే జారి చేయనైనది.

బండి ఓటుకు 20 వేలు ఇస్తున్నాడోచ్.. తీసుకుని కారుకు ఓటేయండి -గంగుల కమలాకర్

కరీంనగర్, నవంబర్ 18:ఎంపిగా బండి సంజయ్ అందరినీ దోచుకొని కోట్లు సంపాదించాడని..ఓటుకు ఇరవై వేలు ఇద్దామని సిద్ధమయ్యాడని?ఆయన ఇచ్చే డబ్బు మనదేనని తీసుకొని కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని ధుబ్బపల్లి, ఫకీర్ పేట, జూబ్లీ నగర్ లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామస్థులు గంగులకు డప్పు చప్పుళ్లతో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ల మధ్య ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీగా గెలిచి నాలుగేళ్లలో బండి సంజయ్ ఒక్క గ్రామానికి వచ్చింది లేదని మళ్ళీ ఎన్నికలు రాగానే మాయమాటలు చెప్పేందుకు వస్తున్నాడని అన్నారు. బీజేపీ కాంగ్రెస్ నాయకులు కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తారని వాళ్లకు ఓట్లు వేయించుకొని మాయం అవడం తప్ప తెలిసిందేమీ లేదని అన్నారు. తాను ఎల్లప్పుడూ మీ కళ్ళ ముందే మీ ఆపదలో అండగా ఉన్నానని గుర్తు చేశారు. బీజేపీ కాంగ్రెస్ లు మోసగాళ్ళ పార్టీలని..యాభై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ మన బతుకులు చీకటిమయం చేశాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కోట్ల రూపాయల నిధులతో గ్రామీణ రహదారులన్నీ పూర్తి చేసి గ్రామాల రూపురేఖలు మార్చాం అని అన్నారు. దుబ్బపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నామని గ్రామంలో దళితులు అందరికీ దలితబందు అందజేస్తామని, మిగిలిన బీసీ బంధు కూడా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అన్నదాత లను అరిగొస పెట్టి ఆత్మహత్యలకు కారణం అయిన పార్టీ కాంగ్రెస్ అని, బీజేపీ అధికార ం లోకి వచ్చే పరిస్థితి లేదని అన్నారు. బీజేపీ కాంగ్రెస్ నాయకుల మాయమా టలు నమ్మితే మన పిల్లల భవిష్యత్ అంధకారం అవుతుందని అన్నారు. జనవరి నుంచి అందరికీ కొత్త రేషన్ కార్డులు, పించన్లు అందజేస్తమని తెలిపారు. పచ్చని తెలం గాణ పై ఆంధ్రోళ్ల కన్ను పడిందని తెలంగాణ ను కాపాడుకోవాల్సిన బాధ్య త మీ చేతుల్లోనే ఉందని అన్నారు. పదేళ్ల కెసిఆర్ అభివృద్ధి పై గ్రా మాల్లో చర్చించాలని.. మన ఇంటి పార్టీ అయిన బీ ఆర్ ఎస్ కు ఓటు వేసి కెసిఆర్ చేతులను బలో పేతం చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో...

ముఖ్య అతిథి : శ్రీ కె. శివారెడ్డి
ప్రముఖ సాహితీవేత్త
సభాధ్యక్షులు : డా॥ పొరెడ్డి రంగయ్య
అధ్యక్షులు, తేజ సాహిత్య సేవా సంస్థ
ప్రసంగాలు : డా॥ ఏనుగు నరసింహారెడ్డి ప్రముఖకవి
అంశం: నందిని సిధారెడ్డి సాహిత్యం - సమకాలీనత
డా॥ ఎస్. రఘు అసిస్టెంట్ ప్రొఫెసర్
అంశం: నందిని సిధారెడ్డి కవిత్వం - ఉద్యమ జీవన చిత్రణ
ఆత్మీయ అతిథులు : డా॥ నాళేశ్వరం శంకరం
అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం
శ్రీ విరాహత్ అలీ
ప్రధాన కార్యదర్శి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం
డా॥ గంటా జలంధర్ రెడ్డి
అధ్యక్షులు, తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి
డా॥ వి. శంకర్
ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రచయితల సంఘం
శ్రీ కందుకూరి శ్రీరాములు

తప్పకరండి
మహాకవి సినారె కళాపీఠం అధ్యక్షులు

ఇది ఏమైనా దేవుని గుళ్లో ప్రసాదమా.. ప్రతిపక్షాలపై మంత్రి నిరంజన్ రెడ్డి ఫైర్

వనపర్తి, నవంబర్ 18: ' బీఆర్ఎస్‌కు రెండు సార్లు అధికారం ఇచ్చారు. ఈసారి తమకు అవకాశం ఇవ్వాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి. ఇది ఏమైనా దేవుని గుళ్లో ప్రసాదమా ఇవ్వడానికి. పనిచేసే ప్రభుత్వానికి, సమర్ధవంత పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్‌కే మూడోసారి పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డ అన్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఆయన ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ దశ మారిందని పేర్కొన్నారు. తెలంగాణకు ముందు తరువాత మారిన జీవన పరిస్థితులు బేరీజును వేసుకుని మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లకు సూచించారు. సాగునీటికి , కరెంట్‌కు డోకా లేదని, పంటకు ఎదురు పెట్టుబడి ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ దేనని అన్నారు. పంటలను కొని నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తున్నది ఒక్క కేసీఆర్ ప్రభుత్వమేనని వెల్లడించారు.

50 ఏండ్ల పాలనలో ఎన్నడూ సాగునీళ్లు ఇవ్వని, ప్రజల వలసలును పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సింగోటం నుంచి కాలువ నిర్మాణానికి రూ.150 కోట్లతో పనులు నడుస్తున్నాయని వివరి ంచారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని మరోసారి స్పష్టం చేశారు. పింఛన్లు, రైతుబంధు పెంచడం తో పాటు సబ్సిడీ మొత్తాన్ని ప్రభుత్వమే భరించి రూ. 400 లకే సిలిండర్, భూమి లేని వాళ్లకు రూ.5 లక్షల కేసీఆర్ బీమా వర్తింపు పథకాలు అందజేస్తామని మంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అబద్ధాలు చెప్పడం వెన్నతో పెట్టిన విద్య

అమరావతి నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అబద్ధాలు చెప్పడం వెన్నతో పెట్టిన విద్య అని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. మద్యం అమ్మకాలు, నిషేధంపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ చేసిన వ్యాఖ్యలను అచ్చెన్నాయుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. "రాష్ట్రంలో నాసిరకం మద్యం తాగి 35 లక్షల మంది చనిపోయారు. చంద్రబాబు హయాంలో మద్యంపై కేవలం 50 వేల కోట్లు ఆదాయం వచ్చింది. జగన్ హయాంలో లక్షా 50 వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ధరలు పెంచడం వల్ల మద్యం అమ్మకాలు తగ్గుతాయని చెప్పారు కానీ ఎక్కడ తగ్గలేదు. మద్యనిషేధం చేస్తానన్న జగన్మో హన్ రెడ్డి.. ఊరూవాడా నాసిరకం మద్యం తెచ్చి ప్రజల జీవితా లను నాశనం చేస్తున్నారు." అని ధ్వజమెత్తారు. "వైసీపీ నేతలు సినిమా టిక్కెట్లు బ్లాక్‌లో అమ్మినట్లుగా నాసిరకం మద్యాన్ని కూడా అలానే అమ్ముతున్నారు. ఫుడ్ డోర్ డెలివరీ చేసినట్లు మద్యాన్ని కూడా డోర్ డెలివరీ చేస్తున్నారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం తయారీ నుంచీ అమ్మకం వరకూ మొత్తం జగన్మోహన్ రెడ్డే చేయిస్తున్నారు. కల్తీ మద్యం తాగి గత నాలుగేళ్లలో 34 వేల మంది చనిపోయారు. మద్యం ద్వారా ప్రభుత్వ అధికారిక ఆదాయం రూ.1.14 లక్షల కోట్లయితే.. అనధికారికంగా జగన్ సొంత ఆదాయం మరో లక్ష కోట్లు. ధరలు పెంచితే మద్యం తాగేవారు తగ్గుతారన్నది ఓ పిచ్చి వాదన. జగన్ పాలనలో ప్రతీ ఏటా మద్యం ధరలు పెరిగాయే కానీ ఎక్కడా తగ్గలేదు. మేనిఫెస్టోలో 30 శాతం హామీలు కూడా నెరవేర్చకుండా 99 శాతం హామీలు అమలు చేశామని జగన్ చెప్పుకోవడం సిగ్గుచేటు. తెలుగుదేశం (ఆఖ) అధికారంలోకి రాగానే నాణ్యమైన పాత బ్రాండ్ లన్నీ అందుబాటులోకి తెచ్చి ధరల్ని నియంత్రిస్తాం.'' అని వెల్లడించారు.

రాష్ట్రంలో అరాచక, విద్వేష పూరిత పాలన సాగుతోంది

-బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి

విజయవాడ నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఎపీలో నేడు అరాచక, విద్వేషపూరిత పాలనను నేడు మనమంతా చూస్తున్నాం అంటూ రాష్ట్ర ప్రభుత్వ తీరు పై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గబాటి పురందేశ్వరి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విజయవాడ ఎకన్వెన్ లో నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా మండల,పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల సభ్యుల సమావేశంలో పురందేశ్వరి ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమెతన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్రంలో ఎస్సీలకు మాట్లాడే హక్కులేకుండా చేస్తున్నారన్నారు ఎవరైనా ప్రభుత్వం పై గళం విప్పితే కేసులు పెడుతున్న తీరును మనం చూస్తున్నామన్నారు.అనేక ప్రాంతాల్లో వైసీపీ నాయకులు ఇసుక సు దోచుకుంటూ.. కోట్లు కూడేసుకుంటున్నారు.అడిగిన వారిపై వ్యక్తిగత దూషణలు చేస్తూ.. వారిపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడుతున్నారు. కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో ఎస్సీ యువకుడు పురుగుమందు తాగిన ఘటనను పురందేశ్వరి ప్రస్తావిస్తూ రాష్ట్ర హోంమంత్రి నియోజకవర్గంలోనే ఒక ఎస్సీ యువకుడు పురుగుల మందు తాగి చనిపోయాడు ఈ సంఘటనకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని బిజెపి ప్రశ్నిస్తోం దన్నారు. వైసీపి పార్టీ సామాజిక బస్సు యాత్ర చేసింది అయితే దొమ్మేరులో ఎస్సీవర్గానికి చెందిన యువకుడు పురుగుమందు తాగిన ఘటనకు మీ యాత్ర ఏం సంకేతం ఇస్తోందని ప్రశ్నించారు. ఈ తరహా పాలనను అరాచక పాలన అనరా అంటూ తీవ్ర స్వరంతో ప్రభుత్వం పై మండిపడ్డా రు.రాష్ట్రంలో ఇసుక మాఫియా నడుస్తోంది.రాజమహేంద్రవరం కడియం మండలం లో గోదావరి నదీ గర్భంలో అడ్డగోలుగా యంత్రాలతో ఇసుక తవ్వే స్తున్నారని తాను స్వయంగా కార్యకర్తల తో వెళ్లి చూడడం జరిగిందన్నారు.నా ఎస్సీ, నా ఎస్టీ అని చెప్పుకునే జగన్ ఆ కుటుంబానికి ఏమి న్యాయం చేశారని ప్రశ్నిస్తున్నానన్నారు.రాష్ట్రంలో జరుగు తున్న అవినీతి, అక్రమాలను, మోడీ చేసిన మేలును ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి అంటూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటే మనం ధీటుగా నిలబడాలన్నారు .జాతీయ పార్టీ ఇచ్చిన మార్గదర్శకాలు కు అనుగుణంగా పార్టీని బలోపేతం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సంస్థాగత పటిష్టతకు కార్యకర్తలతో సమావేశం అవుతున్నానని కార్యకర్తలు ఇచ్చిన సమాచారంతోనే వారి మనోభావాలకు అనుగుణంగా పార్టీని పటిష్టం చేస్తున్నామన్నారు. అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేయాలని నిర్ణయించాం. రాయలసీమలో జిల్లాల లో పర్యటన పూర్తయ్యిందన్నారు.కోస్తాలో మూడు జిల్లాల పర్యటన పూర్తి చేశాం ప్రతి రాజకీయ పార్టీ పునాది పటిష్టంగా ఉంటే.. అనుకూల, ప్రతికూల పరిస్థితి ఉండదని బీజేపీ అగ్రనాయకత్వం బలంగా విశ్వసిస్తుంది. అందుకే ఎపీలో బీజేపీ పునాది పటిష్టపరిచేలా కార్యక్రమాలు చేపడుతున్నాం.మండలాలు, పోలింగ్ కేంద్రాల వ్యవస్థను పటిష్టపరిస్తే.. ఎటువంటి పరిణామాలు అయినా ఎదుర్కొవచ్చు.నా పర్యటనలో సంస్థాగతమైన అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నాను.నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంలో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలిరాజకీయ కోణం వైపు కూడా ఆలోచన చేయాలని నేను నమ్ముతున్నాను.ఎపీ విభజన జరిగిన తర్వాత కొన్ని అపోహలను ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లోకి తీసుకెళ్లాయి.ఎఫికి బీజేపీ సాయం అందించడంలేదని, అభివృద్ధి కుంటువడిందని చెప్పుకొచ్చారు .బీజేపీ ప్రభుత్వం మోడీకి ఏం చేసిందని, ఎన్ని నిధులు ఇచ్చిందనే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నాంఅమరావతి ఎపీ రాజధాని అనే మాటకు బీజేపీ కట్టుబడి ఉంది .రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు క్యాపిటల్ గెయిన్ ఇస్తూ అరుణ్ జైట్లీ ఆనాడు ప్రకటించిన విషయాన్ని ప్రస్తావిస్తూ బిజెపి అమరావతికి కట్టుబడి ఉందని కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.మంచి రాజధాని వస్తుందనే రైతులుకు కేంద్రం అనేక వెసులుబాటు కల్పించారు.విజయవాడ నగరానికి భూగర్భ డ్రైనేజీ, రోడ్లు కోసం 500కోట్లు కేంద్రం ఇచ్చిందిస్కూల్ ఆఫ్ ప్లానింగ్, ఆర్కిటెక్చర్ (స్పా) ను విజయవాడలో కేంద్రం ఏర్పాటు చేసింది.అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా రాజధాని ప్రాంతంలో వనరులకు కేంద్రం నిధులు ఇచ్చింది.గొల్లపూడి నుంచి మంగళగిరి వరకు రోడ్ కోసం 1200కోట్ల రూపాయలు కేంద్రం మంజూరు చేసింది .అక్కడ కొన్ని ఇబ్బందుల వల్ల ఒకటిన్నర కిలో మీటర్లు పని ఆపేయాల్సి వచ్చింది.కేంద్రం ఎంత సహకారం అందిస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయన్నారు.దుర్గగుడి, బెంజిసర్కిల్ ఫ్లైఓవర్ నిర్మాణాలు కేంద్రం వల్లే పూర్తి అయ్యాయి.వివిధ రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలకు వేల కోట్ల రూపాయలు నిధులు కేంద్రమే విడుదల చేసింది.హస్తకళలు కనుమరుగు కాకుండా కొండపల్లి బొమ్మలకు ఒన్ ప్రొడక్టు, ఒన్ డిస్ట్రిక్టు పేరుతో గుర్తింపు ఇచ్చింది.500 పడకల ఇ,యస్.ఐ ఆసుపత్రి కి కేంద్రం నిధులు ఇచ్చింది.రీజనల్ పాస్ పోర్టు కార్యాలయం ఏర్పాటు విజయవాడ లోనే చేశారు.కేంద్రం అందించిన సహకారం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది.శక్తి కేంద్ర సభ్యులు, బూత్ అధ్యక్షులు ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.వేరే ప్రసారమాధ్యమాలు మనకు అవసరం లేదు.. కార్యకర్తలే మన ప్రచార సాధనాలు అన్నారుబీజేపీ యన్టీఆర్ జిల్లా శక్తి కేంద్ర ప్రముఖలు, బూత్ అధ్యక్షుల సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరిశ్రీరాం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ నిర్వహిస్తున్న సమావేశ ముఖ్య ఉద్దేశాన్ని అడ్డూరి శ్రీరాం వివరిస్తూ సంస్థాగతంగా ఏమేరకు బలపడిందీ వివరించారు.

తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం నవంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని.. 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం వీస్తుందని కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. పెనుబల్లి మండలం కుప్పెనకుంట్లలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి పాల్గొని మాట్లాడారు. "కాంగ్రెస్ కార్యకర్తలంతా ఐక్యతతో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అహంకారానికి పోకుండా పని చేయాలి. 10 ఏళ్లుగా ఈ ప్రాంతానికి పట్టిన దరిద్రాన్ని పోగొట్టేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడాలి. 10 రోజుల్లో 18 గంటలు కష్టపడి ఓటర్లను బూత్‌ల వరకు తీసుకువెళ్లాలి.'' అని విజ్ఞప్తి చేశారు."అధికారంలో ఉన్న వ్యక్తికి హుజూరాబాద్‌లో వందల కోట్లు ఖర్చు పెట్టినా ఫలితం దక్కలేదు. అక్కడ వచ్చిన ఫలితమే సత్తుపల్లిలో వస్తుంది. డబ్బుతో రాజకీయం చేయలేం.. అది సాధ్యం కాదు. బడా బాబులు వచ్చి డబ్బుల సంచులు ఇచ్చినంత మాత్రాన సత్తుపల్లి ప్రజలు మోసపోరు. డబ్బుతో రాజకీయం చేయాలనుకోవడం మూర్ఖత్వం. ఉద్యోగస్తులను జనం మీదకు పంపి వాళ్లను మార్చాలనుకోవటం అమాయకత్వం. కేసీఆర్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. డిసెంబర్ 9 తర్వాత తొత్తులకు, కబ్జాదారులకు అర్థం అవుతుంది. ప్రజా తీర్పునకు ఎంత పెద్ద మగాడైన తల వంచాల్సిందే. గ్రామాల్లో లీడర్ షిప్ ఎక్కువగా ఉంది. ఐక్యతగా పనిచేయాల్సిన అవసరం ఉంది. రెండో ఆలోచన లేకుండా సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ గెలవాలి." అని పిలుపునిచ్చారు.

బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి ఇంటింటి ప్రచారం

-వికాస్ రావుకు ఓటు వేయాలంటూ అభ్యర్థన

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని 8,9,21 వార్డులో వేములవాడ బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు సతీమణి చెన్నమనేని దీప శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అవార్డులలో దీపకు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా కౌన్సిలర్ అన్నారం ఉమా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రా పెల్లి లావణ్య శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు సంటి మహేష్, బిజెపిశ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లినా ఆమె మహిళలను, చిన్నారులను, వృద్ధులను ఆప్యాయంగా పలకరించుకుంటూ ముందుకు సాగారు. కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలోని బిజెపి పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ, 2023 బిజెపి పార్టీ మేనిఫెస్టోలోని అంశాలను తెలుపుతూ, అభివృద్ధి తమ ఎజెండా అని, సేవ కోసం మాత్రమే రాజకీయాల్లోకి వచ్చామని తెలిపారు. అధికారంలో లేకముందే నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినట్టు గుర్తు చేశారు. తన భర్త చెన్నమనేని వికాస్ రావు ఓటు వేసి గెలిపిస్తే వేములవాడ దశ,దిశ మార్చి, తెలంగాణలో నెంబర్ వన్ గా నియోజకవర్గంగా మారుస్తారని అన్నారు.బిజెపి పార్టీకి ఓటెయ్యాలని కోరుతూ చెన్నమనేని వికాస్ రావు సతీమణి దీప విస్తృతంగా గ్రామాలలో పర్యటిస్తున్నారు. ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును బిజెపి పార్టీ పువ్వు గుర్తుపై వేసి చెన్నమనేని వికాస్ రావును భారీ మెజారిటీత ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

వేములవాడ అభివృద్ధి చెందాలంటే డబల్ ఇంజన్ సర్కార్ రావాలి

-అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా

-బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శరవేగంగా చెందాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాడాలని వేములవాడ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. శనివారం వేములవాడ రూరల్ మండల లోని తూర్పుశినగర్, ఫాజుల్ నగర్, వట్టెంలా, నమలిగుండుపల్లి,నూకల మర్రి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు విచ్చేసిన వికాస్ రావుకు మహిళలు మంగళహారతిలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వికాస్ రావుమాట్లాడుతూ ఈ దేశం లో అన్ని వర్గాలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ అని,కాంగ్రెస్ పరిపాలన లో ఒక గ్యాస్ సిలిండర్ కావాలి అంటే ఒక రోజంతా. లైన్ లో ఎదురు చూడల్సి వచ్చేది మోడీ గారి ప్రభుత్వం వచ్చాకా ఫోన్ లో బుక్ చేసుకుంటే యింటికి వస్తుంది అన్నారు అంతే కాకుండా ఈ దేశం లో వందే భారత్ ట్రైన్ లు ,అత్యాధునిక సదుపాయాలతో విమానాశ్రయాలు,మెరుగైన రోడ్డు వ్యవస్థ నీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం మోడీ ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అని కొనియాడారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే మిమ్మల్ని 5 సంవత్సరాలు ఒక అన్న లా ఒక కొడుకులా ఒక తమ్ముడు లా కంటికి రెప్పలా చూసుకుంటా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ అధ్యక్షుడు జక్కుల తిరుపతి, బిజెపి శ్రేణుల తో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బీడు భూములను సాగు భూములగా తీర్చిదిద్దిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానిది

-ఎత్తిపోతల పథకంతో కథలపూర్ మండలాన్ని సశ్యశ్యామలం చేసి చూపిస్తాం



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 18:(నేటినిజం ప్రతినిధి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివక్షకు గురై, బీడు భూములుగా మారిన భూములను తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కాళేశ్వరం జలాలతో సశ్యశ్యామలం చేసి కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఘనత బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వానిదని బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా శనివారం మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డితో కలిసి కథలపూర్ మండలంలోని పోసానిపేట, కథలపూర్, సిరికొండ, పెగ్గేర్ల, ఊట్ పల్లి, భూషణ్ రావుపేట, చింతకుంట, రాజారాం తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 65ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ హయాంలో తెలంగాణ ప్రాంతం ఎట్లా ఉండే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గడిచిన తొమ్మిదన్నరెండ్లలో ఇప్పుడు ఎట్లా ఉందో ప్రజలు గమనించాలని సూచించారు. వరద కాలువతో కథలపూర్ మండలంలో 365రోజులు నీళ్ళు నిల్వ ఉండేలా చేసి, ప్రతి ఎకరానికి నీళ్లు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని, ఎక్కడో దిగువన పారుతున్న గోదావరి జలాలను 135అంతస్థుల బంగ్లా ఎత్తు పైకి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి నీరు అందిస్తున్న ఏకైక పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ అని, ఇప్పుడు జరిగే ఎన్నికలు కేవలం వ్యక్తుల మధ్య జరుగుతున్నవి కాదు, తెలంగాణ భవిష్యత్ ఎట్లా ఉండాలని నిర్ణయించేవని అన్నారు. ఆలోచించి ఓటు వేసి సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే గెలిచిన 9నెలల్లోపు సిరికొండ-తక్కళ్ళపల్లి రోడ్డు నిర్మాణంతో పాటు మండలంలోని మిగిలి ఉన్న అన్ని సమస్యలను పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లోకి వెళ్లిన చల్మెడకు స్థానిక మహిళలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. గొల్ల,కురమ సోదరులు మేకపిల్లలను అందించి అభిమానాన్ని చాటుకున్నారు. పోసానిపేట గ్రామంలో పలువురు యువతులతో చల్మెడ ఆప్యాయంగా మాట్లాడి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసేలా గ్రామస్తులను ప్రోత్సహించాలని కోరారు.

-ఏకగ్రీవ తీర్మానం చేసిన గంగపుత్ర సంఘం సభ్యులు

ప్రచారంలో భాగంగా కథలపూర్ మండల కేంద్రానికి వెళ్లిన చల్మెడ సమక్షంలో స్థానిక గంగపుత్ర సంఘం సభ్యులు నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు చల్మెడకే అంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అంతకుముందు పోతారం గ్రామానికి వెళ్లిన చల్మెడ స్థానిక అంబేద్కర్ మాల సంఘం, పద్మశాలి సంఘం సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో సంఘం సభ్యులు పలు విషయాలు చల్మెడ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన చల్మెడ మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని, గెలిచిన వెంటనే సంఘం సభ్యుల సమస్యలన్నింటి నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

-స్థానిక నాయకులతో కలిసి తేనేటి విందు

ప్రచారంలో భాగంగా కథలపూర్ మండల కేంద్రానికి వెళ్లిన చల్మెడ ప్రచారం ముగిసిన అనంతరం సమీపంలోని హోటల్ వద్ద స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి చాయ్ త్రాగుతూ పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి-గణేష్, వైస్ ఎంపీపీ కిరణ్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు గంగ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్య-గంగాధర్, వైస్ చైర్మన్ సోమ దేవేందర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ చొక్కా దేవరాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేతిరెడ్డి మహిపాల్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు భూమా రెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఎం.జి రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు బొడ్డు బాలు, కో-అప్షన్ సభ్యుడు రఫీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కల్లెడ శంకర్, సీనియర్ నాయకులు చీటీ విద్యాసాగర్ రావు, మహేందర్, మామిడిపల్లి రవి, మహిళ నాయకురాలు స్వప్న, ఓసి సెల్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు నల్ల గంగాధర్ తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు పెద్దపల్లిలో ఎమ్మెల్సీ కవిత పర్యటన..

కరీంనగర్, నవంబర్ 18:తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం పెద్దపల్లికి రానున్నారు. సాయంత్రం 6 గంటలకు జెండా కూడలిలో నిర్వహించే కార్నర్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

ఇందుకోసం ఏర్పాట్లను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్యే దాసరి కోరారు.

ఓటుతో కుటుంబ పాలనకు చెరమ గీతం పాడాలి.. బండి సంజయ్

ఆదిలాబాద్, నవంబర్ 18:ఓటుతో కుటుంబ పాలనకు చెరమ గీతం పాడాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ అన్నారు. శనివారం బైంసా పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు? మహిషా అంటేనే ఏదో కొత్త జోష్ వస్తుందని, ఇక్కడ బీజేపీ అభ్యర్థి రామారావు పటేల్ ఇప్పటికీ నవ యువకుడిలా పోరాడుతున్నారని అన్నారు.

ఎంతో మంది బలిత్యాగాల వల్ల తెలంగాణ సాధించుకున్నామని, ఆనాడు సుష్మా స్వరాజ్ ఒత్తిడితో తెలంగాణ వచ్చిందని అంతేకానీ కేసీఆర్ దొంగ దీక్షతో తెలంగాణ రాలేదని అన్నారు. ప్రతి ఒక్క పార్టీ పథకాలు, హామీలు ఇస్తామని చెప్పడం తప్ప తెలంగాణపై ఉన్నటువంటి అప్పునేలా తీరుస్తారని చెప్పడం లేదన్నారు.

ఇప్పటికే రాష్ట్రంలో ఒక్కొక్కరిపై ఒక్క లక్ష ఇరవై వేల అప్పువుందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పల నుండి తీర్చే పార్టీ బీజేపీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తో గెలిచిన అభ్యర్థులు బీ.ఆర్.ఎస్ లో చేరడం ఖాయమని అన్నారు. రామారావు పటేల్ గెలిచాక ముధోల్ తాలూకా అభివృద్ధి కోసం తాలుకాని దత్తత తీసుకుంటానని, కేంద్ర నిధులతో సైతం అభివృద్ధి చేస్తానని తెలిపారు. దేశంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చాక అస్సలు మతవిద్వేషాలు చెలరేగలేదని, రాష్ట్రం, తాలూకాలో కూడా బీజేపీ అధికారంలోకి వచ్చాక మత విద్వేషాలు లాంటిది ఉండవన్నారు.

భైంసా అల్లర్లలో హిందూ సమాజం బాగా నష్టపోయిందని, హిందూ సమాజానికి అండగా ఉన్నటువంటి ధర్మరక్షకులకు జోహార్లంటూ తెలిపారు. రానున్న రోజుల్లో బైంసాలో ప్రతి ఇంటి నుండి ఒక శివాజీ, రాణి రుద్రమదేవి, ఝాన్సీ బాయిలు తయారు కావాలని పిలుపునిచ్చారు. ఇందులో బీజేపీ జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి, బీజేపీ జిల్లా ఇన్చార్జి మల్లారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యగారు భూమయ్య, అల్జాపూర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

18 వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన చల్మెడ సతీమణి

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 18:(నేటినిజం ప్రతినిధి): గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా శనివారం వేములవాడ పట్టణంలోని 18వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కొండ పావని నరసయ్య ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు సతీమణి సునీల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ వైస్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజులతో కలిసి వార్డులోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, మహిళ సోదరీమణులకు బొట్టు పెట్టి, కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వారి వెంట కౌన్సిలర్ కొండ శ్రీలత నరసయ్య. కోఆప్షన్ సభ్యులు , సర్పర్ బాబును, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఇంటింటికి విస్తృత ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

-ఆదిని ఆదరించండి.. అసెంబ్లీకి పంపించండి

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని 9,22వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించింది. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ఆరు పథకాలు అమలు చేసి ప్రజా సంక్షేమానికి పునాదిరాయి వేస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కనికరం రాకేష్ ఓటర్లకు వివరించారు. నాలుగు సార్లు ఓడిన బీసీ బిడ్డ ఆది శ్రీనివాస్ కు ఒకసారి అవకాశం ఇచ్చి.. గెలిపించి.. అసెంబ్లీకి పంపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు గుర్రం తిరుపతి, సిరిగిరి శ్రీకాంత్, వస్తాది కృష్ణ మర్రిపల్లి రాజు, షేక్ ఫిరోజ్ వనపర్తి శంకర్, యాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.